


# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :13   సంచిక: 11  హైదరాబాద్       2014   ఫిబ్రవరి పేజీలు 40

**Please visit :  www.srimeherbaba.com**   **వార్షిక సభ్యత్వం : రూ.100/-**

# గుంటూరు బాబా సెంటర్ స్వర్ణోత్సవాలు



గుంటూరు బాబా సెంటర్ స్వర్ణోత్సవాలు సందర్భంగా మంగళగిరి రోడ్డులో గల అవతార్ మెహెర్‌బాబా మందిరంలో **2014 మార్చి 1వ తేది ఉదయం 9.30 నుండి మార్చి 2 సా.4 గంటల దాకా** భారీ ఎత్తున ప్రత్యేక సహవాస్ ఏర్పాటు చేసినట్లు బాబా ప్రేమికులు శ్రీ కనకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సోరబ్ – రుస్తుంలు, శ్రీ ప్రతాప్ ఆహిర్, శ్రీ పి.సి. నిగం తదితరులను విచ్చేస్తున్నట్లు శ్రీ కనకయ్య (09885787719) తెలిపారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## 2014 మార్చి సంచికలో

2014 మార్చి సంచిక కోసం ఇప్పటి నుండే ఎదురు చూడండి!

**మెహెరాబాద్ సహవాస్ నవంబరు 1955 శీర్షికతో** క్రొత్త సీరియల్‌ను ప్రారంభిస్తున్నాం. సుమారు 20 రోజులపాటు అవతారుడు మన దేశంలోని నాలుగు ప్రాంతాలు – గుజరాత్, తెలుగు, హిందీ, మరాఠీ ప్రాంతీయుల కోసం ప్రత్యేకంగా ఒక్కొక్క గ్రూపుకు ఐదు రోజుల చొప్పున ప్రత్యేక సహవాస్ నిర్వహించారు. ఎన్నో అద్భుత విషయాలు ఆ సహవాస్‌లో ముచ్చటించారు. అదొక అరుదైన సహవాస్. అరుదైన సమాచారం. అరుదైన సీరియల్ కూడా..దయచేసి పరిశీలించండి. అలాగే **ప్రిన్స్ నోరినా మాచ్‌బెల్లీ** గురించి విశేష వ్యాసం, ఇంకా ఇలా ఎన్నో శీర్షికలతో వెలువడనుంది మీ మెహెర్‌బాబా మార్చి సంచిక.

# నోరి వారింట ఏకాహం

శ్రీ నోరి మెహెర్‌చంద్ గారింట్లో అవతార్ మెహెర్‌బాబా ఏకాహం, బాబా సత్సంగ్, 2014 మార్చి 16, ఉదయం 5 నుండి సా. 6 దాకా ఏర్పాటు చేసినట్లు శ్రీ నోరి తెలిపారు. ఉ. 5 గంటలకు నగర సంకీర్తన, ఏకాహం, అనంతరం సా. 6 నుండి అవతారుని సంకీర్తన, భజనలు, బాబా సందేశాలపై ప్రసంగం ఉంటుందని శ్రీ నోరి మెహెర్‌చంద్ తెలిపారు. మరిన్ని వివరాలకు (92465 86261) సంప్రదించగలరు.

# బాబా సందేశం

**మీ వ్యక్తిగత సుఖాలను ఫణంగా పెట్టయినా, ఇతరుల మేలు ఆశిస్తే, భగవంతుని కృప తప్పక లభిస్తుంది.**

**Grace of God can be obtained by wishing well for others at the cost of one's self**

**- MEHER BABA**


**గౌరవ సంపాదకులు**

**మల్లాది కృష్ణానంద్**

**99595-53218,**

**krishnanandm@yahoo.com**

**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**

**దశిక ప్రసాదరావు**

**040-65699611**


## లోపలి పేజీలలో...


| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. బాబా బర్త్‌డే గిఫ్ట్ | 6-12 |
| 3. 45వ అమరతిథి | 13-17 |
| 4. కొత్త పుస్తకం | 18 |
| 5. లార్డ్ మెహెర్ | 20-25 |
| 6. మెహెర్‌బాబా నిర్యాణం | 26 |
| 7. ఆంధ్రప్రభ సంపాదకీయం | 27-29 |
| 8. మెహెర్‌బాబా సహవాస్ | 30-31 |
| 9. స్వాగతోపన్యాసం | 32-34 |
| 10. ఆంధ్ర రెస్టు హౌస్ | 35 |
| 11. మా మాటలు | 36-37 |
| 12. ప్రార్థనలు | 38 |


**ఫోటోలు- శ్రీ సుధాకర్, మచిలీపట్నం**


**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218


## మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# బెంగళూరులో సహవాస్

## 2014 జూన్ 14,15 తేదీలలో

బెంగళూరులోని జయానగర్‌లో అవతార్ మెహెర్‌బాబా సెంటర్‌లో ప్రత్యేక సహవాస్ కార్యక్రమం 2014 జూన్ 14,15 తేదీలలో ఏర్పాటు చేసినట్లు శ్రీ ఎ. రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. **ఈ** సందర్భంగా స్థానిక సెంటర్ ప్రాంగణంలో మెహెర్‌బాబా వారి పాలరాతి విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నారు. అవతారుని నిలువెత్తు పాలరాతి విగ్రహాన్ని రాజస్థాన్‌లోని జైపూర్‌లో రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా శ్రీ రాజగోపాల్ కోరుతూ, తగిన ఏర్పాట్లు చేసుకునేందుకు వీలుగా హాజరుకాగోరు బాబా ప్రేమికులు తమ వివరాలు email: avatarmeherbababangalore@gmail.com, **లేదా** C/o 1186/ 14, 35th C Cross, 26th Main, 4th Block, Jaya Nagar, Bangalore - 41, Smt. Narmada (09980522414), Sri Rajagopal (09845697738) తెలియజేయవల్సిందిగా కోరుతున్నారు.

# శతాబ్ది ఉత్సవాలు

సద్గుర్విణి బాబాజాన్ **జనవరి 1914న** మేర్వాన్ భృకిటన ముద్దాడింది. అప్పటికి మేర్వాన్‌కు 19 సంవత్సరాల వయస్సు. ఆ దరిమిలా, మేర్వాన్ తాను మానవ రూపధారియైన భగవంతునిగా ఎరుక తెలిసిందన్న సంగతి బాబా ప్రేమికులందరికీ తెలుసు. ఈ సంఘటన జరిగి నేటికి (2014 జనవరి) నూరు సంవత్సరాలు నిండాయి. మెహెరాబాద్‌లో 2014 ఫిబ్రవరి 14, 15 తేదీలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆనాటి విషయాలు స్మరించుకునేందుకు ప్రతి బాబా సెంటర్ ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలనుకోవడం ముదావహం!!

# పావగడ సెంటర్ రజతోత్సవం

అవతార్ మెహెర్‌బాబా పావగడ సెంటర్, తుంకూర్ జిల్లా, కర్ణాటక, రజతోత్సవ వేడుకలు 2014 జూన్ 3,4,5 తేదీలలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల బాబా ప్రేమికులు 1) రఘుపతి – మెహెర్‌గడ (పావగడ) – 098804 62970, 2) ఏ.వి.జి. హరిప్రసాద్ – బెంగుళూరు – 099862 76741, email: meherd.meher77@gmail.com సంప్రదించవల్సిందిగా కోరుతున్నారు.

సంపాదకీయం

# ఆపాత మధురం

మెహెర్‌బాబా జన్మదినోత్సవ సంబరాలు జరుపుకుంటున్న శుభవేళ ఇది.
అవతారుని అమరతిథిని ఇటీవల ఘనంగా జరుపుకున్నాం.
జనన మరణాలు లేని అవతారుని అమరతిథి జనవరి 31న,
ఆయన పుట్టినరోజు ఫిబ్రవరి 25న వైభవంగా జరుపుకుంటున్నాం.
సాక్షాత్తూ ఈ యుగావతారుడు మెహెర్‌బాబా.
మీరు చూస్తున్న ఈ సృష్టి నిజం కాదు.
ఇది కేవలం కల్పితం!!
ఇదంతా మీ మనస్సు వల్ల ఏర్పడిన 'భ్రాంతి' అని బాబా పలుమార్లు హెచ్చరించారు.
ఈ మాయా జగత్తులో ఓలలాడడానికి ప్రధాన కారణం మీ మనస్సు.
**ఆ మనస్సు – 'మనోనాశ్' కావాలి.**
నా నిజ రూపాన్ని మీరు దర్శించగల్గితే,
క్షణకాలంలో మీ 'మనస్సు' పటాపంచలమౌతుంది.
దేవ దేవుని నిజదర్శనం కావాలంటే,
దేవుని కృప దండిగా ఉండాలి.
దేవుని కృప లభించడమంటే అంత సులభమా!!
ఐతే,
**'నా కృప'**ను అందించడానికి నేను ఎప్పుడూ సిద్ధంగానే వున్నాను.
కానీ, మీరే తయ్యారుగా లేరని బాబా అన్నారు.
సూర్యకిరణాలు నాలుగు దిక్కులా ప్రసరిస్తున్నాయి.
కానీ మీరు కాంక్రీటు రూఫ్ క్రింద వున్నారు.
మీ ఇంటి కప్పు సూర్యకాంతికి అడ్డుగోడగా నిలుస్తోంది.
అలాగే, మీలోని **'నేను'** అనే అహం,
ఇంటి పైకప్పులాగా,
నా కృప మీకు చేరకుండా అడ్డుపడుతోంది.
**'నేను'** తొలగిపోతే, భగవద్దర్శనం తప్పక కలుగుతుందని బాబా భరోసా ఇచ్చారు!!
**1955 నవంబరులో జరిగిన మెహెరాబాద్ సహవాస్‌లో ఇలాంటి సందేశాలు కోకొల్లలు.**
**బాబావారి మాటలు ఆపాతమధురాలు.**
ఈ తరం తప్పక ఆలకించాలి!

బాబా జన్మదినోత్సవాల ప్రత్యేక వ్యాసం

# బాబా బర్త్‌డే గిఫ్ట్



బాబా ప్రేమికులు **ఫిబ్రవరి 25న** మెహెర్‌బాబా జన్మదినోత్సవాన్ని ఎంతో వేడుకగా జరుపుకుంటున్నారు.
తెల్లవారుఝామున 5 గంటలకే వారి వారి బాబా సెంటర్లలో ప్రార్థనలు, ఆరతి, అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. మెహెర్‌బాబా తన 60వ జన్మదినోత్సవ సందర్భంగా ఇచ్చిన ఒక సందేశంలో **- మనందరం ఒక్కటే. భగవంతుడు ఒక్కడే సత్యం. మిగిలినదంతా అసత్యం అని అన్నారు.**
మెహెర్‌బాబా పూణే మహా నగరంలో 1894 ఫిబ్రవరి 25న షిరీన్‌మాయి, షిరియార్జీ జొరాష్ట్రియన్ దంపతులకు రెండవ సంతానంగా జన్మించారు. 1969 జనవరి 31న బాబా తన భౌతికదేహం త్యాగం చేశారు. అనంతరం, ఆయన్ని ఏడు రోజులపాటు, అంటే, ఫిబ్రవరి 7 దాకా, అహ్మద్‌నగర్ జిల్లా కేంద్రం నుండి ఐదు కిలో మీటర్ల దూరంలో గల మెహెరాబాద్‌లో గల సమాధిలో మెహెర్‌బాబాను బాబా ప్రేమికుల దర్శనార్థం వుంచారు. ఏడవ రోజున, అంటే, ఫిబ్రవరి 7న సమాధి చేశారు. జొరాష్ట్రియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 7వ తేదీ, అవతార్ మెహెర్‌బాబా జన్మదినోత్సవం అయ్యింది. పుట్టినరోజునాడే అవతారుని అమరతిథి కూడా అయింది.
మెహెర్‌బాబా తానేమీ మహత్యాలు చేయనని అనేక సందర్భాల్లో అన్నారు.
తనను నిరంతరం హృదయపూర్వకంగా స్మరించమన్నారు.
నీవు ఎల్లప్పుడూ ద్వేషించే వాళ్ళతో కూడా ప్రేమగా ఆప్యాయతతో వుండటం అలవరచుకోమన్నారు. అలా చేయడమే తనను ఆరాధించడమని స్పష్టం చేశారు.
**ఐతే, మనబోటి సామాన్యులకు ఈ పథంలో పయనించడానికి చాలా కాలం పట్టవచ్చు.**
అన్ని కష్టాలకు ఒక చిట్టచివరి గమ్యం అనేది వుంటుంది.
ఆధ్యాత్మిక చింతనకు మాత్రం అంతం అనేది లేదు.
ఆధ్యాత్మిక ఆనందం అనంతమైనది, శాశ్వతమైందని అని అంటూ

మీ మంచితనం, చెడు లక్షణాలు అన్నీ నాకు సమర్పించి,
నాలో మీరు అనంత ఆనందాన్ని అనుభవించమని బాబా ఒక సందేశంలో
పేర్కొన్నారు. మెహెర్‌బాబా ఒక సందర్భంలో ...
నేను బహుమతిగా నీకేమి ఇవ్వకపోవచ్చు.
నీవు ఆశించిన దానికంటే కూడా ఎక్కువ బహుమతిగా నేను ఇవ్వవచ్చు.
లేదా ఏమీ ఇవ్వకనూ పోవచ్చు.
అయితే, నేను ఏ బహుమతీ ఇవ్వకపోవడమే
ఎన్నో బహుమతులు ఇచ్చినట్లు కూడా.
కాబట్టి, నేను బహుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా,
ఏమిచ్చినా అందుకునేందుకు వీలుగా మీలో ఎలాంటి ఆలోచనలు,
కోరికలు లేకుండా నా దగ్గరకు రండి - అని
బాబా తన ప్రేమికులకు పిలుపు ఇచ్చారు.
అలాగే, నేనేదో సందేశమిస్తానని,
నా మాటలు వినడం కోసం కాకుండా,
నా మౌనాన్ని అర్థం చేసుకోవడానికి నా దగ్గరకు రండి అని
బాబా తన ప్రేమికులకు పిలుపు ఇచ్చారు.
భగవంతుడు మిమ్ముల్ని అన్ని విధాల ఆదుకుంటాడు.
లేదా ఏమీ ఆదుకోలేక పోవచ్చు.
భగవంతుడు ఏమీ చేసినా,
చేయకపోయినా,
ప్రేమతో, అంకితభావంతో,
విధేయతతో,
ఆయన దరి చేరితే, ఆధ్యాత్మికంగా అనంతమైన సహాయం
ఆయన ద్వారా
మీకు లభిస్తుందని బాబా తన ప్రేమికులకు స్పష్టం చేశారు.
మెహెర్‌బాబా అంటే తెలుగులో దయగల తండ్రి అని
సమానార్థంగా చెప్పుకోవచ్చు.
ఆయన ప్రేమావతారుడు.
ప్రేమతో దేనినైనా సాధించవచ్చని బాబా సందేశం.
మెహెర్‌బాబా ఏ మతానికి చెందినవాడు కాదు.
అన్ని మతాలు ఒక్కటే అంటూ-
**'ప్రేమ' తన మతం అని బాబా పలుమార్లు ప్రకటించారు.**

# జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా

భారతదేశంలోని అత్యున్నత న్యాయస్థానం – సుప్రీం కోర్టు
ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ యం.హిదయతుల్లాకు
సంబంధించిన ఒక యదార్ధ సంఘటన ఇది.
నమ్మలేని నిజం.
ఈ విషయాలను జస్టిస్ యం.హిదయతుల్లా
స్వయంగా తన జీవిత చరిత్ర
**MY OWN BOSWELL**
అనే గ్రంథంలో రాసుకున్నారు.
మెహెర్‌బాబాతో ఆయనకు గల పరిచయం గురించి
ఈ విషయాలు చదివిన వారికి క్లుప్తంగా తెలుస్తుంది.
**BOSWELL అం**టే తెలుగులో జీవిత చరిత్ర
అని సమానార్థంగా చెప్పుకోవచ్చు.
**MY OWN BOSWELL** గ్రంథంలో పేజి నంబరు 217లో
జస్టిస్ హిదయతుల్లా మెహెర్‌బాబాతో తన పరిచయం ప్రస్తావించారు.
ఈ ఒరిజినల్ ప్రతిలోని అంశాలను యథాతథంగా పేజి నెం 09లో
పాఠకుల పరిశీలనార్థం ప్రచురించడమైంది.
దయచేసి పరిశీలించండి.
**మె**హెర్‌బాబా మౌనావతారుడు.
**1967 కంటే ముందు, కొన్ని నెలల ముందుగా,**
స్థానిక ఢిల్లీ మెహెర్‌బాబా సెంటర్‌వారు
మెహెర్‌బాబా జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక సభలో
ప్రసంగించే అవకాశం నాకు ఇచ్చారు.
నాతోపాటు పలువురు బాబా ప్రేమికులు కూడా
మెహెర్‌బాబా జన్మదినోత్సవ వేడుకలపై ప్రసంగించారు.
ఆనాటి సభలో ప్రసంగించిన వక్తల ఉపన్యాసాలు,
ఇతర కార్యక్రమాల వివరాలు అన్నింటినీ స్థానిక బాబా ప్రేమికులు
టేపు చేసి మెహెర్‌బాబాకు తెలియజేసేందుకై మెహెరాజాద్‌కు పంపారు.
ఆ టేపుల్లో బాబా గురించి నేను చేసిన
ఉపన్యాసం విషయాలు కూడా వున్నాయి.

మెహెర్‌బాబా నా ప్రసంగం విని,
ఢిల్లీ లోని తన ప్రేమికుడు, పార్లమెంటు సభ్యుడు
సర్దార్ అమర్‌సింగ్ సైగల్ ద్వారా బాబా ఒక సందేశం
నా కోసం ప్రత్యేకంగా పంపారు.
ఆ సందేశం ఎలా వుందంటే, చాలా క్లుప్తంగా వుంది.
**It was a cryptic sentence.**
అదేమంటే– ఆ తదుపరి సంవత్సరం వచ్చే బాబా జన్మదినోత్సవాన్ని గుర్తుంచుకోమని
బాబా తన సందేశంలో చాలా క్లుప్తంగా పేర్కొన్నారు.
**“Remember me on my next birthday”**
**“తదుపరి సంవత్సరం అంటే,**
**1968 ఫిబ్రవరిలో వచ్చే బాబావారి పుట్టినరోజును నన్ను గుర్తుంచుకోమన్నారు.**
బాబావారిచ్చిన ఈ సందేశాన్ని సర్దార్‌జీ నాకు అందించారు.
ఐతే, అప్పట్లో మాకు ఆ సందేశం విశేషత గురించి
ఏమీ అంతుపట్ట లేదు.
అర్థం కూడా కాలేదు.
**1968 ఫిబ్రవరి 25 అవతార్ మెహెర్‌బాబా జన్మదినోత్సవం మాత్రమే కాదు,**
**1968 ఫిబ్రవరి 25న నేను భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో**
**సుప్రీం కోర్టు– ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణం చేసిన రోజయింది.**
మెహెర్‌బాబా ప్రవచించిన **‘ప్రేమతత్వం’**
యావత్తు ప్రపంచ శాంతి సుస్థిరతకు
అత్యవసరం అని జస్టిస్ యం.హిదయతుల్లా తన ప్రసంగంలో పేర్కొన్నారు.
కాగా, ఆనాడు ప్రధాన న్యాయమూర్తి హోదాలో
జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా
చేసిన పూర్తి ప్రసంగాన్ని ఢిల్లీ బాబా సెంటర్ వారు
తమ సెంటర్ **గోల్డెన్ జూబ్లి సావనీర్‌లో** ప్రింట్ చేశారు.
అదీ సంగతి....
ఇంకా చదవండి ఆయన ఏమన్నారో !! వారి మాటల్లోనే !! !!
అసలు విషయానికి వస్తే,
నాకు న్యాయమూర్తుల సీనియారిటీలో ప్రధాన న్యాయమూర్తినికాగల
అవకాశాలు మృగ్యం.
నాటి కోర్టు న్యాయాధికారుల సీనియార్టీలో నా పేరు చివరలో వుంది.
నాకు ప్రమోషన్ వచ్చే అవకాశం ఏమాత్రం లేదు.

జస్టిస్ వాంఛూ చీఫ్ జస్టిస్‌గా రిటైరవుతున్నారు.
ఆయన స్థానంలో నా పేరును సిఫార్సు చేశారు.
......I was almost the youngest judge in the court, bar one.
I was not told that my name was sent up.
Wanchoo who was the retiring Chief Justice
అని ఆయన పేర్కొన్నారు.
**ఆ మాదిరిగా మెహెర్‌బాబా నా భవిష్యత్తును ముందుగానే తెలియజేశారు.**
అంతక్రితం తాజుద్దీన్‌బాబా, నాగపూర్ కూడా నా భవిష్యత్ గురించి
ముందుగానే ప్రకటించారు.
This was the secord time when a holy man looked into my feature.
The first time it was Tajuddin Baba of Nagpur.
**My Own Boswell page No. 217.**
**తాజుద్దీన్ బాబా, నాగపూర్, గురించి తన అనుభవాలను ప్రస్తావిస్తూ**
**జస్టిస్ హిదయతుల్లా....**
**ఇదే గ్రంథంలోని ముందు పేజీల్లో ఇలా అన్నారు.**
**నా** చిన్నతనంలో మా ఇంటి ప్రాంగణంలోనే నా స్నేహితునితో కలిసి
ఆడుకుంటున్నాను.
ఏదో పెద్ద జండాలతో, పాటలు, నృత్యాలతో ఊరేగింపుగా
మా ఇంటివైపు రావడం చూసి,
నేను మా ఇంట్లోకి పారిపోయి,
మా అమ్మ చాటున దాక్కున్నాను.
ఆ ఊరేగింపుల్లోంచి ఒక ముఖ్యమైన వ్యక్తి మా ఇంటికి వచ్చి
ఆరుబయట కూర్చున్న మా నాన్నగారితో ఏదో మాట్లాడాడు.
ఆ వచ్చిన పెద్దమనిషి నా గురించి వాకబు చేశాడు.
దాంతో నా కోసం మా నాన్న గారు ఇంట్లోకి వినిపించేలా
నన్ను బయటకు రమ్మనమన్నట్లు పిలిచారు.
నేను బయటకు రావడానికి ఇష్టపడకుంటే
నా అన్నయ్యలు ఇద్దరూ చెరొకరు
నా చేతులు పట్టుకుని బయటకు బలవంతంగా తీసుకొచ్చారు.
నన్ను చూడగానే, ఆ వచ్చిన పెద్దాయన తన జేబులు తడుముకుంటూ,
తనతో తీసుకొచ్చిన సగం కాల్చి ఆర్పి వేసిన
**"బీడి"** ముక్కను ఒక కాగితంలో
చుట్టివున్నదాన్ని నాకిచ్చారు.
**ఈ బీడి ముక్కను నాగపూర్‌లో వుంటున్న**

**తాజుద్దీన్ బాబా- నాకోసం ప్రత్యేకంగా పంపారని చెప్పారు.**
**"This will be thy pen and with this pen those shalt ride an elephant**
"సద్గురు తాజుద్దీన్ దీవించి పంపారని చెప్పి,
వారు వెళ్ళిపోయారు.
ఆ బీడిముక్కను మా అమ్మ భద్రంగా దాచిపెట్టింది.
ఆ దరిమలా నా దగ్గర
నేటికీ పదిలంగా వుంచుకున్నానని
జస్టిస్ హిదయతుల్లా పేర్కొన్నారు

****

మెహెర్‌బాబా నామాన్ని హృదయపూర్తిగా
ఒక్కసారి తలచినా చాలు,
ఈ భవ సాగరాన్ని అవలీలగా ఆయన దాటవేయిస్తారని
బాబా ప్రేమికుల అనుభవ సారం.

# జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా

(1905 డిశంబరు 17-1992 సెప్టెంబరు 18)

చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియగా వ్యవహరించిన తొలి మహమ్మదీయుడు జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా. ఈయన ఉప రాష్ట్రపతిగా (1979- 1984) పూర్తికాలం పని చేసారు. 1969లో చీఫ్ జస్టిస్ హోదాలో కొనసాగుతూ భారత తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా 1968 ఫిబ్రవరి 25 నుండి 1970 డిశంబరు 16 దాకా వున్నారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియగా, భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి వంటి మూడు అత్యున్నత పదవులలో పనిచేసిన ఏకైక వ్యక్తి మహమ్మద్ హిదయతుల్లా.

# బందెలవారి పెద్దమ్మాయి బాబాలో ఐక్యం

బందెల బాపిరాజుగారి పెద్దమ్మాయి శ్రీమతి ఉమా దేవి (72) 10-2-2014
సోమవారం బాబా నామం తలుస్తూ తుది శ్వాస వదిలారని
బాబా ప్రేమికులు తెలియజేశారు.
శ్రీమతి ఉమాదేవి గత కొంత కాలంగా అస్వస్థతతో ఉన్నారు.
తన తండ్రి బందెల బాపిరాజు గారితో కలిసి అవతార్ మెహెర్‌బాబాను
పలుమార్లు మెహెరాబాద్‌లో, పూణేలో దర్శించుకున్న ధన్యజీవి శ్రీమతి ఉమ.
**ఆమె వివాహాన్ని అవతారుడే స్వయంగా జరిపించాడు.**

**Original text published in My Own Boswell (page No. 217)**

## 27. CHIEF JUSTICE OF INDIA (25 FEBRUARY, 1968)

**By perseverance the snail reached the Ark.**
**CH. Spurgeon-Salt Sellars**

As the time approached for the next vacancy speculation became strong whether I would be accepted as Chief Justice or whether some other judge would be chosen. The speculation arose from the fact that I was almost the youngest judge in the court, bar one. I was not told that my name was sent up. Under the Constitution the Chief Justice of India is not consulted about the appointment of his successor. On the other hand the President makes the appointment after consultation with such judges of the Supreme Court and the High Courts in the States as he may deem necessary. The practice, as I learnt later, varied with Chief Justices. Some of them only reported that a vacany was due, some added the name and age of the senior puisne and some the name of the next judge also. Wanchoo, who was the retiring Chief Justice, must have followed one of these courses. My term was to commence on the 25 February 1968.

A few months before, I had presided over a meeting in honour of Meher Baba, a saint who had assumed silence for many years': After the meeting he was sent tape recorded reports' which also contained my speech. Meher Baba sent me a message through a devotee (an M.P. who is unfortunately no more with us). It was a cryptic sentence, "Remember me on my next birthday ." At that time none of us understood what it meant. Later I knew. His birthday was on the 25th February! This was the second time when a holy man had looked into my future. The first time it was Tajuddin Baba of Nagpur.

My appointment was well-received .. All newspapers wrote long sketches of my life and the *Hindu* in particular was extremely generous. However, among the letters was a post-card written in red-ink which said that I would be murdered before the end of the next month. It was unsigned and I tore it up attaching no importance to it




## 2014 జనవరి 30, 31, ఫిబ్రవరి ఒకటో తేదీలలో

మెహెరాబాద్‌లో అవతార్ మెహెర్‌బాబా 45వ అమరతిథి వేడుకలు ఘనంగా ముగిసాయి. మెహెరాబాద్ దాకా రాలేనివారు ఎవరి ప్రాంతాల్లో వారు అవతారుని అమరతిథి వేడుకలు జరుపుకున్నట్లు సమాచార భోగట్టా. ఈ ఏడాది మెహెరాబాద్‌కు జనవరి 31 ఉదయానికల్లా సుమారు 70 వేల పైచిలుకు బాబా ప్రేమికులు బాబా సమాధి ప్రాంగణానికి చేరుకున్నారని ఒక అంచనా. అహ్మద్‌నగర్, పూణే, ముంబాయి, నాగపూర్ తదితర ప్రాంతాలు, ఆరంగాం, ఆ చుట్టుప్రక్కల గ్రామాల వారితో కలిపి బాబా ప్రేమిక జనసందోహంతో ఎగువ మెహెరాబాద్ ప్రాంగణం కిటకిటలాడింది.

జనవరి 31 మధ్యాహ్నం 12 నుండి 12.15 దాకా పవిత్ర మౌనం పాటించారు. ఆ సమయంలో బాబా సమాధి, ఎదురుగా గల అమరతిథి వేదిక, మరో ప్రక్కన గల బాబా జోపడీ, వాటర్ ట్యాంక్, మరి ఇతర ప్రదేశాలలో ఎక్కడా సూది మొన మోప స్థలం లేదు. కొందరికి సరిగ్గా నిలుచోవడానికి కూడా సరైన జాగా దొరక లేదు. మౌన విరమణ అయ్యాక, దూరం నుండే బాబాను దర్శించుకుని పలువురు తమ ప్రాంతాలకెళ్ళిపోయారు.





జనవరి 30 అర్ధరాత్రి 12 గంటల నుండీ జనవరి 31 అర్ధరాత్రి 12 గంటల దాకా 40 టోకెన్లు ఇచ్చారు. ఒక్కో నెంబరుపై 500 మందికిపైగా దర్శనం చేసుకునే వీలుంది.

ప్రతి ఏడాది మాదిరిగానే వీరికి సుమారు 2 గంటలలోపు బాబాను దర్శించుకున్నారు. ముసలివారిని, అనారోగ్యంతో బాధపడేవారిని క్యూలో నిల్చునే అవసరం లేకుండా చేశారు. క్యూలో వున్న వారందరికీ ఆ 24 గంటలూ నిరంతరాయంగా మంచినీళ్ళు సరఫరా చేశారు.

**లోనికి అనుమతించరంట.**

పెరుగుతున్న ఈ భక్తజనసందోహాన్ని చూస్తుంటే, రాబోయే రోజుల్లో ప్రేమికుల్ని సమాధిలోనికి అనుమతిస్తారా? అనే అనుమానం చాలామందికి వచ్చింది.

అంతేకాదు, వచ్చే ఏడాది నుండి ఈ నియమం అమలులోనికి రానుందని కొందరు అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని నాతో అంటే నాతో ట్రస్టువారు ముచ్చటించారని కొందరు పెద్దలు చెప్పుకొచ్చారు.

ఏదేమైనా ఇది నిజం కాకపోతే బాగుంటుందనే వారూ చాలామంది వున్నారు.

బాబా మదిలో ఏం దాగుందో కదా!

## అత్యధికం

ఈ దఫా అమరతిధికి హాజరయిన వారిలో 70 శాతం పైగా యువత కనిపించారు. బాబా ప్రేమికులలో మొదటితరంవారు చాలాభాగం వృద్ధులయ్యారు. వీరి సంఖ్య గణనీయంగా తక్కువగా కనిపించింది.



## కంప్యూటరైజేషన్

మారుతున్న కాలంతోపాటు సాంకేతికంగా ఒక అడుగు ముందుకేసి, తొలిప్రయత్నంగా ఈ దఫా ప్రేమికుల బస, వసతి ఏర్పాట్లను కంప్యూటరైజ్ చేశారు. దీనివల్ల సుమారు ఒక్కొక్క యాత్రికునికి కేవలం 10 నిముషాల లోపుగానే బస ఏర్పాటు, దర్శనం టోకెన్ ఇచ్చే వీలు కల్గిందని శ్రీ రాజేంద్ర మెహెర్, హైదరాబాద్ తెలిపారు.

గత ఏడాది ప్రవేశపెట్టిన ఈ విధానం, ఈ సంవత్సరం పూర్తిస్థాయిలో అమలు చేశామని ఆయన అన్నారు. ట్రస్టువారు కూడా.. ఈ కంప్యూటర్‌ల వినియోగాన్ని, అందుకు కారకులైన హైదరాబాద్ సెంటర్‌ను ప్రత్యేకంగా అభినందించినట్లు సమాచారం.

## భావూ - థాడే - వై.యస్

అమరతిథి వేదికపై భావూ - థాడేలు, అలాగే, ఆంధ్రారెస్ట్ హౌస్ ప్రాంగణంలో వై.యస్. రావు కనపడని లోటు కొట్టొచ్చినట్లు కనపడింది. భావూ స్థానంలో క్రొత్తగా ట్రస్టు చైర్మన్‌గా ఎన్నికైన శ్రీధర్ కేల్కర్ విచ్చేసిన బాబా ప్రేమికులందరికీ స్వాగతం పలికారు.

తొలిసారిగా బాబా మండలి సభ్యులు కానివారు ట్రస్టు చైర్మన్ అయ్యారని శ్రీ శ్రీధర్ అన్నారు. ట్రస్టు చైర్మన్‌గా సేవలందించిన భావూజీ, బాబా సోదరి-మణీజా ఇరానీల సేవలను ఆయన కొనియాడారు. వారి అడుగుజాడలలోనే తానూ నడుచుకుంటానన్నారు. ఈ సందర్భంగా తొలి ట్రస్టు చైర్మన్‌గా మెహెర్‌బాబావారిచే స్వయంగా నియమించబడిన

శ్రీ టి.యస్. కుటుంబశాస్త్రి గారిని శ్రీధర్‌జీ గణనలోకి తీసుకోలేదని తెలుగువారు ఆయన్ని తప్పుపట్టారు. ఇంతకాలం భావూజీ ప్రసంగాలు, భావూజీ చెప్పే బాబా ప్రవచనాలు, ముఖ్యంగా అమరతిథి వేదికపై నుండి బాబా ప్రేమికుల్ని ఉత్తేజపరిచే, ఆలోచింపజేసే భావూజీ మాటలు విన్నవారికి శ్రీధర్ పలుకులలో ఆనాటి గాంభీరత, సాధికారకత కరువైనాయని అధిక శాతం తెలుగు బాబా ప్రేమికులు అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా, అమరతిథికి పెరుగుతున్న ప్రేమిక జనసందోహాన్ని తట్టుకోవడానికి ట్రస్టు తరఫున పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలి.

## గుడ్డ గుడారాలు

న్యూసైట్, న్యూ న్యూసైట్‌లలో, అలాగే దిగువ మెహెరాబాద్‌లలో పలుచని తెల్లగుడ్డ గుడారాలు ప్రేమికుల వసతి ప్రాంతాలుగా ఏర్పాటుచేశారు. ఆరుబయలు ఎడారి ప్రాంతాన్ని తలపోసే, రాత్రిళ్ళు మంచుతో చలితో వణికించే చోట గుడ్డ గుడారాలు ఏపాటికి సరిపోతాయో ట్రస్టు నిర్వాహకులు పునరాలోచించాలి. **ఎ,బి,సి,డి,** హస్టల్సు మాదిరి తక్కువ బడ్జెట్‌తో మరికొన్ని హాస్టస్సు తక్షణం నిర్మించాల్సిన అవసరం వుంది. అలాకాని పక్షంలో అమరతిథికి హాజరవ్వాలని ఉత్సాహపడేవారిని నిరోధించినట్లౌతుందని భావించాలి.

## సాంస్కృతిక కార్యక్రమాలు

అమరతిథి వేదికపై ఎప్పటిలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అవతారుని చలనచిత్ర ప్రదర్శనలు, కవ్వాలీలు, ఘజల్సు, భజన గీతాలాపన జరిగాయి. రామచంద్ర, వెంకట్, నాయుడు బుర్రకథా బృందం అవతారుని జీవిత చరితాగానాన్ని చక్కగా వినిపించారు.



అయితే వారికి అడుగడుగునా అడ్డంకులన్నట్లు మైకులో పలు ప్రకటనలు చెప్పవల్సి వచ్చింది.

గోపీ బృందం పాటలు, శ్రీ చుండూరు నాగేశ్వరావు, చల్లపల్లి మనుమరాళ్ళ నృత్యం ఆహుతుల్ని ఆకట్టుకున్నాయి. జనవరి 31న తెలుగులో బాబా ప్రార్థనలను శ్రీ చింతా సాయిబాబా, ఆరతి శ్రీమతి నాగలక్ష్మి ఆలాపించారు. తెలుగువారి పక్షాన శ్రీ బి. రామకృష్ణయ్య ట్రస్టు చైర్మన్ ప్రసంగాన్ని తెలుగు అనువాదం చదివి వినిపించారు. దిగువ మెహెరాబాద్‌లో ఎగ్జిబిషన్, ఆంధ్రా క్యాంటీన్ ఇతరత్రా కిక్కిరిసిన జనంతో కనిపించాయి.

## సమాధికి పశ్చిమ గోడపై

బాబా సమాధి ప్రవేశం దక్షిణ ముఖంగా ఉందనుకుంటే, పశ్చిమ గోడపై బాబావారి ముఖ కవళికలు కనిపిస్తోందని పలువురు ఫోటోలు తీసుకున్నారు.బాబా ముఖం పెద్ద కళ్ళతో, దట్టమైన మీసంతో ...అచ్చం మెహెరాబాద్‌లో అశ్వర్థ వృక్షంపై కనపడినట్లుగా వుంది. ఇదంతా ఫిబ్రవరి 1 నాటి మాట. ఈ మాదిరిగా మరికొన్ని చోట్ల కూడా బాబా ముఖం కనపడిందని అన్నారు.యువకులు చాలామంది ఉత్సాహంగా ఈ చిత్రాలని తమ మొబైల్ ఫోన్లతో ఫోటోలు తీసుకున్నారు.

## ప్రత్యేక బృందాలు

అవతారుని అమరతిథి కార్యక్రమానికి హాజరుకావడానికై తెలుగువారు పెద్ద బృందాలుగా తరలివచ్చారు. శ్రీ రామ్మోహన్ రావు - గోదావరి ఖని, డా॥ బ్రహ్మారెడ్డి, కావలి, శ్రీ యాగంటి సుబ్బయ్య, ముటుకూరు, శ్రీ సింహాచలం - పెరికేడు, శ్రీ కొల్లి రామారావు, విజయనగరం తదితరులు తమ బంధు,మిత్రులందరితో హాజరయ్యారు. వీరిలో కొంతమంది బృంద సభ్యులు మొత్తం సుమారు 50 నుండి 70 మందికి పైబడి వుంది.

వీరిలో కొందరు తొలిసారిగా మెహెరాబాద్ వచ్చినవారున్నారు. భిన్న అభిరుచులు గల పెద్ద బృందాలతో కనీస ప్రయాణ వసతులతో సుమారు 1000 కి.మీ. దూరాన గల మెహెరాబాద్ దాకా ప్రయాణ ఏర్పాట్లు చేయడమంటే గొప్ప సాహసమే! ఐతే, వారికి అవతారుని అండ వుంది కనుకే సాధ్యమయిందనీ చెప్పాలి!!

## ఒక సూచన!!

ఏది ఏమైనా - ఒక సూచన!! ఈ వేళ - రేపు - రైల్వే శాఖ వారు, అలాగే ఆర్టీసీవారూ ప్రత్యేకంగా రైళ్ళు, బస్సులను ముందుగా సంప్రదిస్తే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ సౌకర్యాన్ని వినియోగించుకోవడం చవుకతో పాటు అర్థవంతమౌతుంది!! ఆయా ప్రాంత గ్రూపు లీడర్లు ముందుగా సమావేశమై తగిన ప్రయాణఏర్పాట్లు చేసుకుంటే అమరతిథి ప్రయాణం మరింత ఆనందమయమవుతుంది!! ఆలోచించండి!!

మీ స్పందన కోసం..malladisukku@gmail.com, 99595 53218.

# క్రొత్త పుస్తకం




బాబా ప్రేమికలోకానికి అందిస్తున్న 135 పేజీలు గల క్రొత్త తెలుగు పుస్తకం సార్థకజన్ములు.

మెహెరాబాద్‌లో వుంటున్న బాబా ప్రేమికులు శ్రీ అన్నాఖండాలే ఇంగ్లీషులో ప్రచురించిన **టియర్స్ ఆఫ్ ది జాయ్** పుస్తకాన్ని శ్రీ మల్లాది కృష్ణానంద్ తెలుగులో అనువదించి, ఆ చిరుపొత్తానికి సార్థకజన్ములు అని పేరు పెట్టారు. మెహెర్‌బాబాకు ఎంతో విధేయతతో సంపూర్ణంగా అంకితమై జీవించిన ముగ్గురు పెద్దలు వరుసగా 1. గుస్తాద్‌జీ, 2. ప్లీడర్ 3. కృష్ణనాయర్‌ల జీవనరేఖాచిత్రాలు ఈ చిన్ని గ్రంథంలో ఎంతో వివరంగా గ్రంథస్తం చేయడమైంది. సాక్షాత్తూ యుగావతారుని నీడలో నడుచుకున్న ఆ ముగ్గురూ ధన్యులు, సార్థకజన్ములు అని రచయిత అభిప్రాయపడ్డారు. ఈ ముువ్వరి జీవన చిత్రాలూ చిత్రంగా భిన్నమైనవి. గుస్తాద్‌జీ సాయినాధుని సన్నిధిలో, ఉపాసనీ మహరాజ్, బాబాజాన్‌లకు తన సేవలను అందించాడు. ప్లీడర్ చిన్ననాటి నుండీ గొప్ప భగవదన్వేషకుడు. కేవలం 30 సంవత్సరాల వయస్సులో తనకు మోక్షం కావాలి, బ్రహ్మైక్యం సిద్ధించాలనే లక్ష్యంతో పంచ సద్గురువులలో నలుగురు సద్గురువులను దర్శించుకుని చివరాఖరకి 1928 జనవరిలో మెహెర్‌బాబాను దర్శించుకున్నాడు. దాదాపుగా ఆనాటి నుండీ మెహెర్ బాబా ఆదేశాలు పాటించాడు. మెహెర్ బాబా ప్రవచనాలను తు.చ. తప్పక అమలు చేశాడు. 62 సంవత్సరాల వయస్సులో 1960 ఫిబ్రవరి 26న మెహెర్‌బాబా సమక్షంలోనే దివ్యకాంతి పుంజం దర్శించుకున్నాడు. అలాగే, అవతారునితో కృష్ణనాయర్ అనుభవాలు – అనుభూతులు వినేవారికి ఆశ్చర్యంతో మేను పులకరిస్తుంది. మెహెర్‌బాబా స్వయంగా ఎంపిక చేసుకున్న ధన్యుడు, శ్రీ కృష్ణనాయర్. ఈ ముగ్గురూ అవతారుని తొలితరానికి చెందిన అత్యంత సన్నిహిత ప్రేమికులు. అవతారుని ఆదేశాలు వారు అమలు చేసిన వైనం, నేటి తరం బాబా ప్రేమికులు తప్పక తెలుసుకోవాలి. ఇదొక అరుదైన సమాచారం. తెలుగువారందరూ తప్పక చదివి బధ్రపరుచుకోవల్సిన గ్రంథం. **వెల రూ. 50/- ప్రాప్తిస్థానం- ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500087. ఫోన్: 99595-53218,** **malladisukku@gmail.com**

# వెంకట్రావ్ పేట

అవతారుని అమరతిథి దినోత్సవం రోజున 2014, జనవరి 31 నాడు అదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట మండలం, వెంకట్రావ్ పేట గ్రామంలోని బాబా సెంటర్‌లో ప్రత్యేక సహవాస్ కార్యక్రమం నిర్వహించామని శ్రీ గోనె ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికంగా ప్రైవేటు టి.వి. ఛానల్స్, ప్రముఖ దిన పత్రికలు బాబావారి కార్యక్రమం గురించి విశేషంగా ప్రచురించాయని శ్రీ వెంకట్రావ్ తెలిపారు. సుమారు 1500 మంది స్థానిక గ్రామస్థులు ఈ కార్యక్రమంలో భక్తి పూర్వకంగా పాల్గొని మౌనం పాటించారని ఆయన తెలిపారు.

# విజయవాడ

అవతార్ మెహెర్‌బాబా విజయవాడ సెంటర్ బాబావారి జన్మదినోత్సవాలను ఫిబ్రవరి 4 నుండి 25 దాకా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆహ్వానం పంపారు. ఫిబ్రవరి 4 సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమాలను శ్రీ బి. రామకృష్ణయ్య లాంఛనంగా ప్రారంభిస్తారని, అనంతరం ప్రతిరోజూ సాయంత్రం 6 నుండి 8 గంటల దాకా ప్రేమికుల ఇండ్లలో సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ఫిబ్రవరి 23 ఆదివారంనాడు విజయవాడ పురవీధులలో సాయంత్రం 4 నుండి 7 దాకా నగర సంకీర్తన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మెహెర్‌బాబా పత్రిక

ప్రతి నెలా 25లోగా మెహెర్‌బాబా పత్రిక పోస్టులో మీకు అందేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఐతే ఏ కారణంగానో నెల చివరిదాకా కూడా పత్రిక పోస్టులో మీకు రాకుంటే హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ వి. ఆర్. కె. శాస్త్రి, (98492-42284), లేదా శ్రీ కాగిత రామ్ (99481 28207) లను సంప్రదించగలరు.

**మీ ఇ-మెయిల్ అడ్రస్ పంపితే పత్రికను ఇంటర్‌నెట్‌లో పంపగలం. మెహెర్‌బాబా జన్మదినోత్సవాలు ప్రారంభమౌతున్న దృష్ట్యా మెహెర్‌నామం అధిక పాఠకులకు అందజేసేందుకు వీలుగా మీ బంధుమిత్రులలో కనీసం ఒకరిద్దరినైనా ప్రోత్సహించి పత్రికకు వార్షిక, జీవిత సభ్యత్వం చెల్లింపజేయండి.**

**పత్రిక పది వేల సైన్యంతో సమానమని గమనించగలరు.**



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరి(త

**ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

***(గత సంచిక తరువాయి)***

ఛగన్‌కి ఓ పని పురమాయించారు.
నువ్వు ఓ పనిచేయి. డోలు మెడలో వేసుకో, బజారుకు వెళ్ళు.
కొజ్జాలు తెలుసుగా డోలు ఎలా వాయిస్తారో అలా నువ్వు డోలు వాయించు అన్నారు.
తమ మాట బు(రకెక్కిందో లేదో అనుకొన్నట్లున్నారు.
అందుకే ఇంకో మాట శెలవిచ్చారు.
చిన్న పిల్లాడిలా అలగడం, (ప్రతి చిన్న విషయానికీ అలకపాన్పు ఎక్కకు.
ఆరు అడుగుల బుజ్జి పాపాయిలా ఏమిటి నువ్వు! పెద్దాడివయ్యావు.
పెద్దరికం చూపించు, చిన్నా చితకా విషయాలకి కుంగిపోకు అన్నారు.
ఇంకోమాట శెలవిచ్చారు.
నిన్ను ఎవరైనా రెచ్చగొట్టారనుకో, నీకు కోపం తెప్పించారనుకో,
మరి అప్పుడు ఏంచేస్తావ్?
కుతకుత ఉడికిపోతావు.
అవమాన భారంతో దిగులుగా కూర్చుంటావు.
బుంగమూతి పెడ్తావు. ఇవన్నీ బాగున్నాయి కానీ,
కాస్తంత వేడి తగ్గాక జరిగింది మరిచిపో.
ఆ సంఘటననీ, ఆ సంఘటనకు దారితీసిన సంగతుల్నీ మనస్సులో పెట్టుకోకు.
వాటిని పదే పదే గుర్తుచేసుకొని బాధపడకు.
చిన్న పిల్లలలాగా, స్త్రీల మాదిరిగా కంటతడి పెట్టకు.
నీకు కోపం రాగానే, ఆ కోపానికి హేతువుల్ని మరచిపో.
ఇంతగా నేను చెప్తున్నా నువ్వు నా మాట పెడచెవిని పెట్టావే అనుకో,
మరి అప్పుడు కూడా మీ బాగోగులు నేను చూడాలా?
మీరు నా మాట వినరు, కానీ నేను మీ ఆలనా పాలనా చూడాలా?
నాకేమి పట్టింది? చెప్పండి అని నిలదీశారు.
ఆ(శమం పిల్లలంటే నాకు ఎంతో ఇష్టం.

మీకు తెలుసు ఆ సంగతి.
గత రెండేళ్ళుగా మండలిని దగ్గరకి రానియ్యలేదు.
దూరంగానే వుంచాను. అలానే దర్శనార్థం వచ్చేవాళ్ళని కూడా.
కానీ ఈ పిల్లల్ని మాత్రం దూరం పెట్టలేదు సరికదా వాళ్ళే నా సర్వస్వంగా
రెండేళ్ళు గడిపాను కానీ ఇప్పుడు ఏమయింది.
వాళ్ళకి ఎడబాటు సమయం వచ్చింది.
దగ్గరకి రానివ్వడం లేదు.
వాళ్ళు ఎవరు? నాపిల్లలు. వాళ్ళు నా కొడుకులు.
నన్ను అమితంగా ప్రేమిస్తున్న చిన్నారులు.
అయినాసరే ఏం చేస్తున్నాను.
దూరంగా వుంచుతున్నాను వాళ్ళని.
నన్ను భక్తితో సేవించి తరిస్తున్నవాళ్ళ దగ్గరకి కూడా
ఈ కుర్రాళ్ళని వెళ్ళనీయటంలేదు.
ఒక్కమాటలో చెప్పాలంటే నన్ను గాఢంగా ప్రేమిస్తున్న
వాళ్ళతో సంబంధం తెగతెంపులు చేసుకొన్నాను.
ఇది అంతా ఎందుకు చెప్తున్నాను.
ఎందుకు చెప్తున్నానంటే, మీకో హెచ్చరిక చేయడానికి.
ఆశ్రమం పిల్లలతో ఎలా అయితే తెగతెంపులు చేసుకొన్నానో, అలాగే
మీతో తెగతెంపులు చేసుకుంటానని చెప్పడానికే,
గుర్తుంచుకోండి ఈ సంగతిని.
మరచిపోకండీ సంగతిని.
ఈ మధ్య ఇద్దరు పిల్లలతో రోజల్లా ఉంటున్నాను.
వాళ్ళని ఆడించడం, ఏడిపించడం, నవ్వించడం –
ఇదే నేను రోజల్లా చేస్తున్న పని.
రాత్రిపూట కూడా నా ధ్యాస అంతా ఈ ఇద్దరు చిన్నారులపైనే.
వాళ్ళ పేరు చెప్పి, మీ అందరితో అంటే మండలివారితో
ఎక్కువసేపు గడపడం లేదు.
రోజుకి ఒకసారో, రెండుసార్లో వస్తున్నాను మీరున్న చోటుకి.
ఈ ఇద్దరు పిల్లలతోనే నాకు కాలక్షేపం అనుకోకండి.
వాళ్ళతో సంబంధాలు తెంచుకొనే ఘడియ వస్తుంది.
అప్పుడు వాళ్ళని కూడా నా దగ్గరకి రానియ్యను.
వాళ్ళనే కాదు ఎవరినీ నా దరిదాపుల్లోకి రానివ్వను.

వాళ్ళతోనే కాదు అందరితో సంబంధాలు తెంచుకుంటాను.
ఒక్కరోజులో కాదుకానీ, నెమ్మది నెమ్మదిగా అందరికీ దూరమయి,
ఒంటరిగా ఏకాంతవాసంలోకి వెళ్ళిపోతాను అని హెచ్చరించారు.
మండలివారికి నోట మాటరాలేదు.
ఛగన్ బాబావారికి కోపం తెప్పించాడనుకొన్నారు కొందరు.
అబ్బే అతడాడు కోపం తెప్పించ లేదు.
బాబావారికి కోపం రాదు.
కోపం వచ్చినట్లు కనిపిస్తారంతే అనుకొన్నారు ఇంకొందరు.
ఏమయితేనేం మరో ఆధ్యాత్మిక సత్యం వాళ్ళకి తెలిసివచ్చింది ఆవాళ!
వాళ్ళ మనోగతం బాబావారికి తెలుసు.
అందుకనే మరోమాట చెప్పారు.
తాము వేసుకొనే కోటునే ఉదాహరణగా కొత్త సత్యాన్ని వివరించారు.
ఏం బట్టలు వేసుకొంటున్నాను,
ఆ బట్టలు ఎలా ఉన్నాయి. ఎన్ని చిరుగులున్నాయి పట్టించుకోలేదని అన్నారు.
నల్ల కమిలీ కోటుకి వందకి పైగానే చిరుగులుపడ్డాయి.
చిరుగులుకి అతుకులు వేశారు.
ఎవరైనా అయితే ఏమాత్రం చిరిగినా షర్టు వేసుకోరు.
కానీ స్వయానా దేవదేముడు మెహెర్‌బాబా మాత్రం
అతుకుల బొంతలా వున్న కోటుని వేసుకొనేవారు.
ఒకరోజు, రెండురోజులు కాదు.
కొన్నేళ్ళు బాబావారు వేసుకొన్నారు ఆ కోటుని.
అలానే అరిగిపోయిన చెప్పులు వదల్లేదు.
అది ఆ చెప్పులు చేసుకొన్న పుణ్యం అని మనం అనుకోవచ్చు.
ఎందుకంటే ప్రభు సేవకి అంకితమైన ప్రతి వ్యక్తీ, ప్రతి వస్తువూ
మనకు ఆరాధ్యమే కాబట్టి.
కానీ ఆ చెప్పుల్లో నడుస్తున్నప్పుడు ప్రభువు ఎంతగా ఇబ్బంది పడ్డారో?
రెండు మూడుసార్లు కుట్లు వేయించిన చెప్పులతోనే మనం కష్టపడతాము.
మరి ఎన్నిసార్లు తెగిపోయినాయో, ఎన్నిసార్లు కుట్టించారో,
ఎన్ని మేకులు కొట్టించారో ఆ చెప్పులకి.
అయినా వాటినే బాబావారు వాడారు.
భూ భారం మోసే జగపతికి చెప్పుల భారం తోడయిందనుకోవాలి.
ఏది ఏమయితేనేం, ఆ చెప్పులని వదిలేశారు బాబా.

కొత్త కోటుతోపాటు కొత్త చెప్పులు, కొత్త బూట్లు, కొత్త సాక్సు వచ్చాయి.
ఈ కొత్త కోటు, కొత్త బూట్లలో బాబావారు దొరవారిలా మెరిసిపోతున్నారు.
చాలా హుందాగా కనిపిస్తున్నారు.
ఈ మాటే బాబావారూ అన్నారు.
ఏదో ఈవాళ కొత్త కోటు, కొత్త బూటు అంతా బాగున్నాయి.
ఎంతకాలం వీటిలో కనిపిస్తానో చెప్పలేను.
ఒకరోజున ఇవన్నీ వదిలేసి లంగోటితోనే వుంటాను అన్నారు.
లంగోటి కూడా ఎందుకు దండగ అనిపించి ఒంటిమీద నూలుపోగు లేకుండా
నగ్నంగా వున్నా వుంటాను.
ఎందువల్ల అంటారా? సద్గురువులు కుతుబ్‌ల తీరే అంత.
పరమాత్మని దర్శించి తరించిన ఆత్మలు కూడా సద్గురువుల లాగానే వుంటాయి.
వీళ్ళ జీవనసరళి వేరు.
వీరందరూ పనిచేసే తీరు వేరు.
మీకు అర్థం కాదు. బాబాజాన్ సంగతే తీసుకోండి.
ఎన్నో ఉంగరాలు పెట్టుకొనేది.
ఎండాకాలమయినా సరే, వర్షాకాలమయినా సరే,
ఏకాలమయినా ఒంటినిండా గుడ్డ కప్పుకొనేది.
ఎందుకు కప్పుకొనేది?
ఆ తల్లికే తెలుసు.
మీకు తెలియదు సరికదా మీరు ఊహించలేరు బాబాజాన్ అలా ఒంటినిండా
గుడ్డ ఎందుకు కప్పుకొనేదో!
ఇహ నారాయణ మహారాజ్ సంగతి చూడండి.
ఈ పేరుకి తగ్గట్టు మహారాజులా బ్రతికాడు.
కూర్చోడానికి పెద్ద సింహాసనం, ఉండటానికి రాజ ప్రసాదమంత ఇల్లు
ఆయన స్వంతం. మరి ఉపాసనీ మహారాజ్ ఇందుకు భిన్నం.
గోనె సంచీని నడుం వరకూ కట్టుకుని కనిపించేవాడు.
షర్టు వేసుకోలేదు ఎన్నడూ. సద్గురువులూ, కుతుబ్‌లు అందరూ ఇంతే.
ఒక్కొక్కరూ ఒక్కక్క తరహాగా కనిపిస్తారు.
వాళ్ళు వేసుకొనే బట్టలు ఎప్పుడూ ఒక్కలాగ వుండవు.
ఒకసారి ఒక రకం బట్టలు వేసుకుంటే,
చాలారోజులు ఆ బట్టలే వేసుకుంటారని బాబావారు సద్గురువుల
వేష భాషల గురించి వివరించారు.

అందరిలా అంటే సద్గురువులు అందరిలా తాము ఉండమన్నారు.
తమ శైలి భిన్నమయిందన్నారు.
ఎప్పటికప్పుడు బట్టలు మారుస్తుంటానన్నారు.
ఒకే దుస్తుల్లో ఎక్కువ కాలం కనిపించనన్నారు.
అలాగే తమ ఆహార పానీయ అలవాట్లు ఒక్కలానే ఉండవన్నారు.
ఇదిగో ఫలానా పదార్థం ఇష్టం, అదే తింటాను అని వుండదు అన్నారు.
ఇంకోమాట అన్నారు.
తాము వేసుకునే బట్టలు, తినే ఆహారానికీ ఓ పరమార్థం వుందన్నారు.
ఇవన్నీ ఆంతరంగిక కార్యక్రమంలో భాగమేనన్నారు.
విశ్వ సంక్షేమం కోసమే ఆంతరంగిక కార్యక్రమమన్నారు.
ఆరు, ఏడు భూమికల మధ్య విశ్రాంతి తీసుకొనే ప్రదేశాలు వుంటాయి.
అక్కడ సేద తీరుతారు సద్గురువులు.
మీలాగా నిద్రపోరు ఎప్పుడూ.
గురకపెట్టి నిద్రపోతున్నట్లు కన్పించవచ్చు.
కానీ అది నిద్ర కాదు.
అదొక అత్యున్నత స్థితి.
అక్కడికి అవలీలగా చేరగలది సద్గురువులే.
అక్కడి నుంచి దిగి మీమధ్యకి రావటం కష్టం.
ఏమాటకామాటే చెప్పాలి, అసలు వీలు కాదు.
అసాధ్యం. సద్గురువులకి అదేమీ పట్టదు.
ఆ జాగ్రదావస్థ నుంచి అవలీలగా దిగివస్తారు.
నలుగురికీ దూరం ఉండే జాగా వాళ్ళకి ఇష్టం.
నిశ్శబ్దంగా వుండాలి ఆ జాగా.
అటువంటి చోటనే విశ్రాంతి తీసుకోవాలనుకొంటారు సద్గురువులు.
విశ్రాంతి తీసుకొంటున్న గురువుని చూసి, నిద్రపోతున్నాడనుకొంటారు మీరంతా.
సద్గురువుకి నిద్రాభంగం కలిగిందో ఆయన ఆగ్రహానికి మసి అయిపోతారు.
తన్ను తన్నితే చావు తథ్యం అని సద్గురువుకి నిద్రా భంగం వల్ల
ఒరిగే అనర్థాన్ని వివరించారు.
సద్గురువులు అందరూ ఒకేమోస్తరు జాగాలని ఎంచుకోరు.
అలానే వాళ్ళ నిద్రావస్థ కూడానుట.
ఈ సంగతిని బాబావారే స్వయంగా చెప్పారు ఆవాళ ఛగన్‌గారి పుణ్యమా అని.
ఎత్తయిన అరుగుమీదనో, ఎత్తుగా వ్రేలాడుతున్న ఊయ్యాలలోనో సాయిబాబా విశ్రాంతి

తీసుకొనేవారు. అంత ఎత్తుగా వుంటే ఎవరూ తమ విశ్రాంతికి భంగం కల్గించరనేవారు.
బాబాజాన్, ఉపాసనీకి శిష్యుల వేలు తగిలినా సరే నిద్రాభంగమయ్యేది.
అందుకనే చీమ చిట్టుక్కుమన్నా వినిపించని చోట విశ్రాంతి తీసుకొంటారు సద్గురువులు.
నేనూ అంతే అని బాబావారు శెలవిచ్చారు.
నిద్రపోతున్న సద్గురువుని తాకకండి ఎప్పుడూ అని హెచ్చరించారు.
తమ ప్రశాంతతకి భంగం కలిగిస్తే పట్టించుకోనుకానీ సద్గురువులు అందరూ
తమలా వుండరన్నారు. కోపంతో అగ్గి గుగ్గిలం అవుతారు జాగ్రత్త అన్నారు.
కోపంతో ఓ తన్ను తన్నారో ఇంకేముంది ప్రాణాలు పోతాయని పేర్కొన్నారు.
అలకపాన్పు అలవాటయిన ఛగన్‌కి ఓ హితవు చెప్పారు.
సద్గురువు కోపం గురించి చెప్పారు. విన్నావు కదా!
కాబట్టి నువ్వు అనవసరంగా ప్రతిదానికీ చిర్రు బుర్రులాడకు అన్నారు.
ఛగన్ చాలా కష్టజీవి అన్నారు.
ఏఊళ్ళో ఆగినా అందరికీ వంట నువ్వే వండాలి.
నువ్వు కూరలు తరుగుతూ, చపాతీ పిండి కలుపుతే వుంటే,
మిగిలినవాళ్ళందరూ అలా హాయిగా గాలికి తిరిగివస్తామని వెడతారు.
నీకూ వుంటుంది వాళ్ళలా హాయిగా తిరిగిరావాలని.
కానీ వెళ్ళలేవు. ఎందుకనీ! నువ్వు అందరిలా తిరిగివస్తే,
వంట ఎవరు చేస్తారు.
వంట బాధ్యత నీపైన పెట్టాను కదా. ఏంచేయను చెప్పు?
ఇది నీ కర్మ అనుకొంటున్నావా? అలా అనుకోకు.
నీచేతి వంట నాకేంతో ఇష్టం.
నాకు వండిపెట్టే అదృష్టం నీకే దక్కింది అని ఛగన్‌ని వుబ్బేశారు.
అతగాడి మనస్సు తేలికపడింది.
మొహంలో దిగులు మాయమయింది.
అంతే బాబావారు అందర్నీ తాజ్‌మహల్‌కి తీసుకువెళ్ళారు.
అక్కడి నుంచి అందరూ ఆగ్రా కోటకి వెళ్ళారు.
సాయంత్రం బాబావారు వ్యాహ్యాళికి వెళ్ళారు.
వెంట ఇద్దరు పిల్లలు వెళ్ళారు.
రావ్‌సాహెబ్ కూడా వాళ్ళతోపాటే కదిలాడు.
ఇంతలో షాహనేమామ వచ్చాడు.
బాబావారరే రమ్మని కబురుపెట్టారు.
ఈవాళ్టి నుంచీ అతనూ ఓ తీర్ధ యాత్రికుడు. **– సశేషం**

# మెహెర్‌బాబా నిర్యాణం




1969 జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల సమయంలో అవతార్ మెహెర్‌బాబా తన భౌతిక దేహాన్ని వదిలిపెట్టారు.
ఆ వార్త దేశం నాలుగు చెరుగులా దావానంలా వ్యాపించింది.
ప్రపంచంలోని వివిధ ప్రసార మాధ్యమాలు ఈ విషయాన్ని ప్రముఖంగా ప్రసారం చేశాయి. పత్రికలు పతాక శీర్షికలతో ప్రచురించాయి.
ఎందరో బాబా ప్రేమికులు ఎక్కడి వారు అక్కడ అన్నట్లు హుటాహుటిన మెహెరాబాద్‌కు చేరుకుని దివ్యావతారుని దివ్య దర్శనాన్ని పొందారు.
ఐతే, కొందరు ఉద్యోగస్థులు సెలవు దొరకక, మరి ఇతర కారణాల వల్ల ఆ సమయంలో మెహెరాబాద్‌కు వెళ్ళలేక పోయారు. అలాంటివారిలో ఒకరు శ్రీ యాగంటి సుబ్బయ్య, ముటుకూరు, గుంటూరు జిల్లా. 1969 జనవరిలో ఆయన నిజామాబాద్ జిల్లా కామారెడ్డికి సమీపంలోని రామారెడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ స్కూలు టీచర్‌గా పనిచేస్తున్నారు. సెలవు దొరకక మెహెరాబాద్‌కు వెళ్ళలేకపోయిన సుబ్బయ్య గారికి ఆనాటి ప్రముఖ దిన పత్రిక 'ఆంధ్రప్రభ' సంపాదకులవారి సంపాదకీయం, ప్రత్యేక శీర్షికతో ప్రచురించిన వార్తలు కొంత ఉపశమనాన్ని కల్గించాయి. ఆ వార్తలను నాటి నుండీ పదిలంగా బధ్రపరచుకున్న శ్రీ యాగంటి, ఇటీవల మాతో మాట్లాడుతూ **మెహెర్‌బాబా పత్రికలో** పాఠకులందరికోసం ప్రచురించమని కోరారు.
ఎంతటి (సౌ) భాగ్యం. ఆంధ్రప్రభలో ఆనాటి సంపాదకీయం, ప్రత్యేక వార్త ఈ సంపుటిలో ప్రచురిస్తున్నాం. అలాగే సంపాదకీయంలోని అక్షరాలు చాలా సన్నగా వున్నవిగాన, అచ్చులో పెద్దలు కొందరికి చదవడం కష్టమౌతుందని భావించి, సంపాదకీయాన్ని యధాతధంగా తిరిగి పేజీ27లో ప్రచురించడమైంది. శ్రీ యాగంటి 1962లో పూణే సహవాస్‌లో మెహెర్‌బాబాను దర్శించుకున్నారు. దయచేసి పరిశీలించండి!!

# ఆంధ్రప్రభ సంపాదకీయం

## మెహర్ బాబా నిర్యాణం

శ్రీ మెహెర్‌బాబా నిర్యాణం చెందారన్న వార్త ఎవ్వరూ ఊహించనిదై హఠాత్తుగా వినవచ్చినది. వారి డెబ్బదియైదవ జన్మదినోత్సవాన్ని డెబ్బదియైదు రోజులపాటు విశేష భక్తి శ్రద్ధలతో జరుపుకొంటూ, అవిరళానందమున వున్నా వారి దర్శన భాగ్యమునకై అమితోత్కంఠతో వివిధ ప్రాంతాలలో, దేశాలలో ఎదురు చూస్తూ వుండిన వేలకొలది భక్త జనానికి ఇందుమూలంగా కలిగే ఆశాభంగం, దుఃఖాతిశయం ఊహించుకోవలసినవే.

ఆధునిక యుగమున భారత ధాత్రి గన్న ఆధ్యాత్మిక విభూతి పరిపక్వులగు మహా పురుషులలో శ్రీ మెహెర్‌బాబా ఒకరు. జన్మతేః పారశీకులైన వీరి ఆధ్యాత్మిక జీవనంలో, భారత ఆధ్యాత్మిక సాధనల యందు అల్లిబిల్లిగా కలిసిపోయిన జొరాష్ట్రియన్, హిందూ, ముస్లిం, క్రైస్తవ సంప్రదాయములు ఒక్కటియై ప్రవహించినవి. సర్వమత సామరస్యరూపుడుగా వెలుగొందిన ఆయనకు నానా మతాలవారిలోనూ, నానా దేశాల వారిలోనూ భక్తులేర్పడ్డారు.

నలుబదిరెండు సంవత్సరాలుగా అఖండ మౌనం నిర్వహించడం ఆయన జీవితంలోని ఒక గొప్ప విశేషం. తన మౌన విరమణం ప్రపంచంలో ఒక గొప్ప పరివర్తనం తీసుకొని రాగలదని ఆయన అంటూ వుండేవారు. మౌనదీక్షలో ఉంటూనే, సంజ్ఞల మూలకంగా అద్భుతావహమైన ఆధ్యాత్మిక ప్రవచనము లెన్నిటినో గావించి, ఒక విశిష్టమైన ఆధ్యాత్మిక వాఙ్మయాన్ని వెలయించ జేసినారు. కాని, ఆయన ముఖ్య లక్ష్యం మాత్రం అజ్ఞాన నిద్ర నుండి మానవులను మేలుకొల్పడమే.

ప్రేమయే ఇందుకు ముఖ్య సాధనమని ఆయన ఉపదేశం. భక్తులకు ప్రేమను అలవరింపజేయడానికే తనను భగవంతునిగా ప్రేమించవలసిందని ఆయన హెచ్చరించారు. ఆయన వివరించిన భగవత్ప్రేమ విశ్వ విశాలం. తోటి మానవులను ప్రేమించ నేరనివాడు భగవంతుని ప్రేమించినవాడు కానేరడు. మనసా, వాచా, కర్మణా ఇతరులకు పిసరంతం అపకారం తలపెట్టినా అది ఆ భగవంతునిపట్ల అపచారమే. అందుకు ఆ భగవంతుని హృదయపూర్వకంగా క్షమాపణ వేడుకోవలెనని తన భక్తులకాయన ఉద్బోధ.

లోకానికి ఈ ప్రేమ తత్వం ఘనతను చాటి చెప్పడంలోనే శ్రీ బాబా విశిష్టత కానవస్తూ వున్నది. తాను భగవదవతార మని ఆయన ప్రకటించుకొన్న మాట నిజమే. భక్తులు వల్లించే నిమిత్తమై ఆయన ఉపదేశించిన భగవత్ప్రార్థన శ్రీమన్మహా భాగవతం లోని ఏ స్తోత్ర రాజానికీ తీసిపోదు. అంతటి మహోదాత్త భావాలతో భగవంతుని భావించి ప్రేమించ నేర్చుకోడం కంటె ఉత్తమమైన సాధన మరియేముంటుంది? శ్రీ బాబా ఉద్బోధించిన ప్రేమ మానవ హృదయాలలో పాదుకొన్నప్పుడు, ప్రపంచ స్వరూపమే పూర్తిగా మారిపోయే మాట నిశ్చయం.

తన ఆధ్యాత్మిక తేజస్సుతో యావత్ప్రపంచ దృష్టినీ ఆకర్షించిన ఒక మహా పురుషుని భౌతిక జీవనం ముగిసినది. సర్వమత సమన్వయ భావానికి చిహ్నంగా మెహరాబాదు కొండపై ముందుగానే ఆయనచే నిర్మించుకోబడిన సమాధిలో ఆయన భౌతిక కాయాన్ని విశ్రమింప జేయడం జరిగినది. ఈ జీవితకాలంలో ఆయన చాటిన ప్రేమ తత్వానికి విజయమగునుగాక.

# ఆంధ్రప్రభ సంపాదకీయం

శ్రీ మెహెర్‌బాబా నిర్యాణం చెందారన్న వార్త ఎవ్వరూ ఊహించనిదై హఠాత్తుగా వినవచ్చింది. వారి డెబ్బదియైదవ జన్మదినోత్సవాన్ని డెబ్బదియైదు రోజులపాటు విశేష భక్తి శ్రద్ధలతో జరుపుకొంటూ, ఆచిరకాలమున పూనాలో వారి దర్శన భాగ్యమునకై అమితోత్కంఠతో వివిధ ప్రాంతాలలో, దేశాలలో ఎదురు చూస్తూ వుండిన వేలకొలది భక్త జనానికి ఇందుమూలంగా కలిగే ఆశాభంగం, దు:ఖాతిశయం ఊహించుకోవలసినవే.

ఆధునిక యుగమున భారత ధాత్రి గన్న ఆధ్యాత్మిక విభూతి సంపన్నులగు మహా పురుషులలో శ్రీ మెహెర్‌బాబా ఒకరు. జన్మచేత పారశీకులైన వీరి ఆధ్యాత్మిక జీవనంలో, భారత ఆధ్యాత్మిక సాధనల యందు అల్లిబిల్లిగా కలిసిపోయిన జోరాస్ట్రియన్, హిందూ, ముస్లిం, క్రైస్తవ సంప్రదాయముల ఒక్కటియై ప్రవహించినవి. సర్వమత సారస్వరూపుడుగా వెలుగొందిన ఆయనకు నానా మతాలవారిలోనూ, నానా దేశాలవారిలోనూ భక్తు లేర్పడ్డారు.

నలుబది రెండు సంవత్సరాలుగా అఖండ మౌనం నిర్వహించడం ఆయన జీవితంలోని ఒక గొప్ప విశేషం. తన మౌన విరమణం ప్రపంచంలో ఒక గొప్ప పరివర్తనం తీసుకొని రాగలదని ఆయన అంటూ వుండేవారు. మౌన దీక్షలో వుంటూనే, సంజ్ఞల మూలకంగా అద్భుతావహమైన ఆధ్యాత్మిక ప్రవచనము లెన్నిటినో గావించి,ఒక విశిష్టమైన ఆధ్యాత్మిక వాఙ్మయాన్ని వెలయింపజేసినారు. కాని, ఆయన ముఖ్య లక్ష్యం మాత్రం అజ్ఞాన నిద్ర నుండి మానవులను మేలుకొల్పడమే. ప్రేమయే ఇందుకు ముఖ్య సాధనమని ఆయన ఉపదేశం. భక్తులకి ప్రేమను అలవరింపజేయడానికే తనను భగవంతునిగా ప్రేమించవలసిందని ఆయన హెచ్చరించారు. ఆయన వివరించిన భగవత్ప్రేమ విశ్వ విశాలం. తోటి మానవులను ప్రేమించ నేరనివాడు భగవంతుని ప్రేమించినవాడు కానేరడు. మనసా, వాచా, కర్మణా ఇతరులకు ఏమాత్రం అపకారం తలపెట్టినా అది ఆ భగవంతునిపట్ల అపచారమే. అందుకు ఆ భగవంతుని హృదయపూర్వకంగా క్షమాపణ వేడుకోవలెనని తన భక్తుల కాయన ఉద్బోధ. లోకానికి ఈ ప్రేమ తత్వం ఘనతను చాటి చెప్పడంలోనే శ్రీ బాబా విశిష్టత కానవస్తూ వున్నది. తాను భగవదవతారమని ఆయన ప్రకటించుకొన్న మాట నిజమే. భక్తులు వల్లించే నిమిత్తమై ఆయన ఉపదేశించిన భగవత్ప్రార్థన శ్రీమన్మహాభాగవతం లోని ఏస్తోత్ర రాజానికీ తీసిపోదు. అంతటి మహూదాత్త భావాలతో భగవంతుని భావించి ప్రేమించ నేర్చుకోడంకంటే ఉత్తమమైన సాధన మరియేముంటుంది? శ్రీ బాబా ఉద్బోధించిన ప్రేమ మానవ హృదయాలలో పాదుకొన్నప్పుడు, ప్రపంచ స్వరూపమే పూర్తిగా మారిపోయే మాట నిశ్చయం. తన ఆధ్యాత్మిక తేజస్సుతో యావత్ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఒక మహా పురుషుని భౌతిక జీవనం ముగిసినది. సర్వమత సమన్వయ భావానికి చిహ్నంగా మెహెరాబాదు కొండపై ముందుగానే ఆయనచే నిర్మించుకోబడిన సమాధిలో ఆయన భౌతిక కాయాన్ని విశ్రమింపజేయడం జరిగినది.

**ఈ జీవిత కాలంలో ఆయన చాటిన ప్రేమతత్వానికి విజయమగును గాక.**

# మెహర్‌బాబా నిర్యాణం



అహమ్మద్‌నగర్, ఫిబ్రవరి 1: మెహర్ బాబాగా జగద్విఖ్యాతులైన మెహర్వాన్ షెరి ఇరానీ నిన్న మధ్యాహ్నం 12 గంటల 15 నిముషములకు యిక్కడ పరమపదించారు. వయస్సు 75 ఏళ్ళు.

19వ ఏటనే దివ్యజ్ఞాన ఉపలబ్ధి పొందిన మెహర్‌బాబా ఆ నాటినుండి వివిధ మతాలకు చెందిన వారిని తనకు అనుగ్రహించబడిన భాగవత పథం వైపుకు ఆకర్షించసాగారు. మెహర్‌బాబా పరమ గురుత్వాన్ని అంగీకరించి ఆయన శిష్యకోటిలో చేరిన వారిలో జొరాస్ట్రీయులు, హిందువులు, మహమ్మదీయులు మున్నగు పెక్కుమతాల వారు, తెల్లవారు ఉన్నారు. వారందరి కొరకు అహమ్మదాబాద్‌కు 6 మైళ్ళ దూరంలో మెహరాబాదు అను పేర ఒక ఉపనగర వాటిక నెలకొల్పబడినది. ఇచట అన్ని కులాలవారికి, మతాలవారికి ఉచితంగా విద్యాబోధన చేయు పాఠశాల, ఉచితంగా వైద్యం చేయు ఆస్పత్రి స్థాపించబడినవి. పేదలకు నివాసగృహాలు ఏర్పాటు చేయబడినవి. భక్తకోటికి ఒక ఆశ్రమం నిర్మించబడినది.

మానవజాతి యందు ఆగ్రహము నిద్రాణమై యున్న ఆత్మనైక్యాన్ని, భగవదంశను ప్రబోధించడం మాత్రమే తన అవతార పరమ గమ్యమనీ, లక్ష్యమనీ, బోధన పని కాదనీ, తనకీ మహోపదేశం అందుట గురు సద్గురువుల అనుగ్రహం వల్ల లభించిందనీ, తాను ఏ ఒక్క మతానికి మాత్రమే ప్రత్యేకంగా చెందినవాడను కానని, అయినప్పటికీ అన్ని మతాలు తనకు చెందినవేనని మెహర్ బాబా బహుధా ఉగ్గడిస్తూ వుండేవారు. మానవకోటికి భగవత్ప్రేమను కలకాలాంతరం చేయుడమే ఆయన మతం. ఇంతకుమించిన అభిమతం వారికి మరొకటి లేదు.

మెహర్‌బాబా అమెరికా, ఇరాన్, ఆస్ట్రేలియా, మరి కొన్ని యూరప్ దేశాలలో విస్తారంగా పర్యటించారు. ఆయనకు ఈ సముద్రాంతరదేశాలలో సైతం పెక్కుమంది అనుచరులు, భక్తులు ఉన్నట్లు చెప్పబడుచున్నది.

మెహర్‌బాబా ఆదేశం మేరకు మెహర్‌బాబా కొండపై ప్రత్యేకించి నిర్మించబడిన గోరీలో శనివారంనాడు (1—2—69)న ఆయన భౌతిక శరీరావశేషములు నిక్షేపించబడినవి.

# మెహెరాబాద్ సహవాస్, నవంబరు 1955

## ధారావాహిక సీరియల్, 2014 మార్చి సంచిక నుండి....

1955 నవంబరులో గుజరాతీ, హిందీ, తెలుగు, మరాఠీ ప్రాంతాలవారికి ఒక్కొక్కరికి ఐదు రోజుల చొప్పున మెహెరాబాద్‌లో ప్రత్యేక సహవాస్ కార్యక్రమం మెహెర్‌బాబా నిర్వహించారు. రానూ పోనూ ప్రయాణ దినాలుతో కలుపుకుంటే, ఇది ఒక్కొక్క ప్రాంతం వారికి వారం రోజుల సహవాస్. ప్రతి గ్రూపువారితో బాబా ఖచ్చితంగా ఐదు రోజులు పాటు గడిపారు. వారితో ఎన్నో విషయాలు ముచ్చటించారు. బాబా వారితో ముచ్చటించని అంశం లేదంటే పాఠకులకు ఆశ్చర్యం కల్గుతుంది. ఎన్నో విషయాలు సోదాహరణంగా చర్చించారు. బాబా ప్రేమికులకు ఇదొక సువర్ణావకాశం.

ఈ సవావాస్ ఆనాటి వారి కోసమే కాదు, భవిష్యత్తులో తనను ప్రేమించేవారందరి కోసం ఏర్పాటు చేసానని అవతారుడు ప్రకటించాడు. ఆ మాటలు ఇంగ్లీషులో వున్న లార్డ్ మెహెర్‌లో, వాల్యూం 6లో సుమారు 120 పేజీలలో వున్నాయి.

ఆ సహవాస్‌లోని బాబావారి మాటలు మనకు నిత్యస్మరణీయం.

నిత్య ఆధ్యాత్మిక ఆరాధనా విషయాలు ఎన్నింటినో బాబా ముచ్చటించారు. 2014 మార్చి సంచిక నుండీ **'మెహెరాబాద్ సహవాస్'** శీర్షికతో ధారావాహిక సీరియల్‌గా తేట తెలుగు అనువాదంలో బాబా ప్రేమికులకు అందజేయాలనే ప్రయత్నానికి శ్రీకారం చుట్టాం.

మీ స్పందన తెలియజేయండి.

*****

సహవాస్ 1955 నవంబరు 4న మెహెరాబాద్‌లో ప్రారంభమైంది.

తొలుతగా గుజరాత్ గ్రూపు (97 మంది), ఆ తర్వాత తెలుగు గ్రూపు (181 మంది), హిందీ (164), చివరిగా మరాఠీ గ్రూపు 200 మంది ఈ సహవాస్‌కు హాజరయ్యారు. వీరందరికీ భోజన, బస మెహెరాబాద్‌లో ఏర్పాటు చేశారు. సహవాస్ జరుగుతున్న రోజుల్లో ప్రతి రోజూ బాబా ఉదయం 8 గంటలకు మెహెరాజాద్ నుండి మెహెరాబాద్‌కు వచ్చేవారు. సాయంత్రం ఐదారు గంటల దాకా మెహెరాబాద్‌లో గడిపి, ఆ పిదప మెహెరాజాద్‌కు తిరిగి వెళ్ళేవారు. ఈ సహవాస్ ఏర్పాటు గురించి బాబా ప్రస్తావిస్తూ, కొన్ని ప్రధానమైన విషయాలు మీకు బాగా అర్థమయ్యేలా చెప్పడానికి, నేడు భౌతికంగా నా దగ్గరగా వున్న మీరే కాకుండా, ఇంకా ఎందరో నన్ను ప్రేమించేవారు, నా పట్ల విధేయతగా వుండే వారందరికోసం ఈ సహవాస్ ఏర్పాటు చేశానని అన్నారు. గత 12 నెలలుగా శారీరకంగా నేను ఎంత శ్రమతో వున్నా, ఈ నవంబరు మాసమంతా ఈ సహవాస్ ఏర్పాటు చేశాను. ఇక్కడ మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో

ఎంత హాయిగా ముచ్చట్లు చెప్పుకుంటూ గడుపుతారో ఆ మాదిరిగా వుండండి.
ఒక ఇంట్లో మనందరం ఉంటున్నట్లు భావించండి. అన్ని విషయాలు మరచిపోండి.
నేనేదో ప్రవచనాలు, సందేశాలు చెప్తాననుకోకండి. ఈ సహవాస్‌లో నిర్దిష్టమైన
కార్యక్రమాలంటూ ఏమీ లేవు. హాయిగా ఆడుకుంటూ, పాడుకుంటూ, చతురోక్తులతో
ముచ్చటించుకుందాం. కథలు చెప్పుకుందాం! ఎలాంటి భేషజాలు వద్దు.
మీ బాధలు, కష్టాలు, ఇబ్బందులు, ఇల్లు, వ్యాపారం, ఉద్యోగం అన్నింటినీ మరచి
నా సన్నిధిలో ఉండండి. **1**. మీకూ – నాకూ మధ్య సన్నిహిత సంబంధం ఏర్పాటు
కోసం **2.** ప్రేమ – విధేయతల మాధుర్యం తెలియజెప్పటానికి **3**. నా ప్రేమ సందేశ
వ్యాప్తి కార్యక్రమం ఎలా చేపట్టాలో అర్థమయ్యేలా తెలియజెప్పడానికి ఈ ప్రత్యేక
సహవాస్ ఏర్పాటు చేశానని బాబా అన్నారు. ఈ ఐదు రోజులూ నాతో హాయిగా నా
వెన్నంటి వుండండి. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అరమరికలు లేకుండా
నా సాంగత్యంలో గడపండి. ప్రార్థనలు, ధ్యానం తరగతులు గట్రా ఏమీ లేవు.
విచ్చేసే ప్రేమికులకు బ్రహ్మాండమైన భోజన, వసతి ఏర్పాట్లు చేశారు.
ప్రేమికులు అహ్మద్‌నగర్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాక, అక్కడ నుండి మెహెరాబాద్
చేరడానికి ఉచిత బస్సు ఏర్పాటుచేశారు. ప్రతి రోజూ ఉదయాన్నే స్నానానికి
వేడినీళ్ళ సరఫరా చేశారు. డా॥ నీలూ, డా॥ డాంకిన్‌లు వైద్యసేవలు, కిషన్ సింగ్, ¬
ఫ్రేరం వర్కింగ్ బాక్స్‌వాలాలు సమావేశపు అంశాలను నోట్ చేసుకోవాలని
బాబా ఆదేశించారు. ప్రతి ఒక్క మండలి సభ్యునికి ఒక ప్రత్యేకమైన పనిని అప్పగించారు.
సహవాస్‌కి హాజరయ్యేవారెవ్వరూ ఎట్టిపరిస్థితుల్లో బాబాని నేరుగా గానీ,
పరోక్షంగా గానీ ఏమీ కోరరాదన్నారు. ఉద్యోగం కావాలని, ఆరోగ్యం బాగుపడాలని,
డబ్బు బాగా సమకూరాలని, ఇదిగో ఇలాంటి భౌతికమైన కోరికలు
ఏవీ తమని కోరరాదని బాబా ముందుగానే ప్రేమికులను హెచ్చరించారు.
అలాగని చెప్పి ఆధ్యాత్మిక ప్రగతి కావాలని ఆశించవద్దన్నారు.
ఏదైనా బాబా నుండి అడగాలనుకునేవారు బాబాను తన 'ప్రేమను' ఇవ్వమని
అడగమన్నారు. తనువు, మనస్సు, హృదయం బాబా పాదాలచెంత
వుంచడానికి ప్రయత్నించమన్నారు. నేను భగవంతుడిని అని నమ్మిన
వారందరికీ నేను చెప్పేదొక్కటే నన్నారు బాబా. మీకు ఏది, ఎప్పుడు, ఎక్కడ, ఎలా
ఇవ్వాలో నాకన్నీ తెలుసు అని గమనించమన్నారు. ప్రేమ బీజాలు నాటడానికే తాను
వచ్చానన్నారు. ఆశ్రమాలు, మందిరాల ఏర్పాటు చేయడానికి తాను రాలేదని
స్పష్టం చేశారు. భగవంతుడు మినహా మిగిలినదంతా మిథ్య.
ఈ సంసారం, ధనం, పేరు, ప్రఖ్యాతలు, అంతా పెద్ద సున్నా అని బాబా ప్రబోధించారు.

**ఈ శీర్షికపై మీ అభిప్రాయాలు పంపగలరు**–malldisukku@gmail.com;
Ph: 99595 53218

## 45వ అవతారుని అమరతిథి

# ట్రస్టు చైర్మన్ స్వాగతోపన్యాసము

**- బి. రామక్రిష్ణయ్య**

**ప్రియతముని ఆత్మీయ ప్రేమికులారా! జైబాబా!**

అవతార్ మెహెర్‌బాబా ట్రస్ట్ యొక్క ధర్మకర్తల మండలి తరపున, ప్రియతమునికి ట్రస్ట్ ద్వారా నిస్వార్థ సేవలందిస్తున్న వారందరి వైపున, మన హృదయాల్లో ఈ యుగావతారుడు, మెహెర్‌బాబాకు ప్రణమిల్లే అన్ని రోజులలో కెల్లా ప్రధానమైన ఈ వైభవోపేతమైన అమరతిథి రోజున మీకందరికి ఆహ్వానం పలుకుతున్నాను. అవతార్ మెహెర్‌బాబా ట్రస్ట్ ఛైర్మన్‌గా మొట్టమొదటిసారి మిమ్ములను సంబోధించి మాట్లాడుతున్నాను. 2013 అక్టోబర్ 23వ తేదీన బాబా మండలిలోని చివరి సభ్యుడు మరియు ట్రస్ట్ ఛైర్మన్ భావూ కల్చూరీగారు తన శాశ్వత ప్రియతముడైన అవతార్ మెహెర్‌బాబాలో ఐక్యమైనారు. ఆయన స్థానంలో నన్ను ఛైర్మన్‌గా ధర్మకర్తల మండలివారు ఎన్నుకున్నారు.



భావూజీ, ఆయనకు ముందు బాబా చెల్లెలు మణీజా ఎస్ ఈరానీ ట్రస్ట్ అధ్యక్షులుగానే గాక, బాబా మండలి సభ్యులుగా ట్రస్టును నడిపించారు.

బాబా ప్రేమికురాలిగా మరియు ట్రస్ట్ ఛైర్మన్‌గా చేసిన మణీజాకు ఎవ్వరు సాటిరారు. అలాగే భావూజీ కూడా ప్రియతమ బాబాతో 15 సంవత్సరాల కాలం, 31.01.1969 రోజున బాబా తన భౌతిక శరీరాన్ని వదిలే వరకు సన్నిహిత సంబంధం కలిగిన మహనీయుడు. ఆ సుదీర్ఘ కాలగమనంలో భావూజీ ప్రియతమ బాబాకు అనేక రకాలుగా సేవచేశారు. ముఖ్యంగా హిందీలో బాబా తరఫున ప్రత్యుత్తరాలు రాయడంలోను రాత్రి కాపలాదారునిగాను పనిచేశారు. కాపలాదారుగా ఉండే ఆ రోజుల్లోనే అర్ధవంతమైన ఘజల్స్, పద్యాలు, నాటికలేగాక **"శూన్యము-సర్వము"** అనే ఉత్కృష్ట గ్రంధాన్ని వ్రాయడానికి బాబా ఆయనకు ప్రేరణనిచ్చారు.

ప్రియతమ బాబా భౌతిక శరీరం త్యజించిన తర్వాత ఆయన ఆదేశానుసారం భావూజీ రాత్రింబవళ్ళు శ్రమించి ప్రియతముని సమగ్ర జీవిత చరిత్రను, హిందీ, ఆంగ్ల భాషల్లో ఇతర గ్రంధాల రచనను ప్రారంభించి పూర్తి చేసారు.

అనేకమార్లు భావూజీ భారతదేశంలో గాక యూరప్, అమెరికా మరియు ఆస్ట్రేలియా లాంటి పెక్కు దేశాలలో పర్యటించి బాబా చరిత్ర, సందేశాలు, బోధనల గురించి ప్రసంగించి ప్రియతమ బాబా నామవ్యాప్తికి కృషిచేసారు. ఆ పనులన్నీ చేస్తూనే ఆయన 1973 నుండి ధర్మకర్త (ట్రస్టీ) గాను, 1998 నుండి ట్రస్టు ఛైర్మన్‌గాను ట్రస్టు వ్యవహారాలను నిర్వహించి తుది శ్వాస వరకు ప్రియతముని సేవ చేసుకున్నారు.

భావూజీ నిష్క్రమణతో మండలిలోని వారు గాక, ఇతరులు బాబా ట్రస్టుకు ఛైర్మన్‌గా వ్యవహరించే, మండలి తదనంతరపు శకంలోకి మనం అడుగిడినాం. మణీజా మరియు భావూజీలతో పోలిస్తే నేనొక అల్పుడనైన వ్యక్తిని. కానీ ధర్మకర్తలందరు నాపైన వారి విశ్వాసాన్ని ప్రకటించడంతో నేను సన్మానించబడినట్లు, ఛైర్మన్‌గా ఎన్నుకోబడినందున వినమ్రుడనైనట్లు భావిస్తున్నాను.

ప్రియతముడైన మెహెర్ ప్రభువు కృపతో, ఆశీస్సులతో, ఆయన కాప్తులైన మీ అందరి సహకారంతో ఆయన వాంఛితాన్ని నెరవేర్చడంలోను, ఆయన నాకిచ్చిన బాధ్యతల నిర్వహణలోను నా శాయశక్తులా పని చేస్తాను.

గత 44 సంవత్సరాలుగా ట్రస్టు పత్రంలో ప్రియతమ బాబా పొందుపరచిన ఉద్దేశ్యాలను నెరవేర్చడానికి ట్రస్టు ప్రయత్నిస్తూనే ఉంది. సంక్షిప్తంగా చెప్పాలంటే ఆ ఉద్దేశాలివే.

1) యాత్రికులకు వసతి, నీటి సదుపాయాలు ఇవ్వడం.
2) పేదలకు, అర్హులైనవారికి వైద్య, విద్య సదుపాయాలు కల్పించడం.
3) ట్రస్టుకు చెందిన ఆస్తులలో సేవా దృక్పధంతో వచ్చి ఇక్కడ ఉండిపోయే వారికి వసతి సౌకర్యం కల్పించడం, మొదలగునవి.

లభ్యమైన ఆర్ధిక మరియు మానవ సేవా వనరుల ప్రకారం వీలైనంత వరకు ట్రస్టు

ఆ ఉద్దేశాలను నెరవేర్చే ప్రయత్నం చేసింది. మనకు నీటి సరఫరా ముఖ్యంగా అహ్మద్‌నగర్ పురపాలక సంఘం వారిచే చేయబడుతున్నది. ఆ పైపులైను చాలా పాతదైపోయినందున అక్కడక్కడా నీరు కారి వృధాగా పోతున్నది. ఈ సంవత్సరం పాత పైపులైను తొలగించి కొంత దూరం వరకు కొత్త పైపులను వేయడమైనది. కొన్ని పాత బావులలో పూడిక తీసి, లోతు చేయడం ద్వారా నీటి వనరులను పెంపొందించే ప్రయత్నం చేయబడింది.

పొరుగున సమీపంలో గల పలు గ్రామాలలోని పేద ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకొని మన ఉచిత వైద్యశాలల్లో క్రొత్త పరికరాలను సమకూర్చి అర్హులైన వైద్య సిబ్బందిని నియమించి సదుపాయాలను మెరుగు పర్చడం జరుగుతున్నది. పేదవారికి ఉచితంగా కంటి పొరలు తొలగించే శస్త్రచికిత్సలు చేయబడుచున్నవి.

ట్రస్టులో సేవలందించడానికి వచ్చే స్వచ్ఛంద కార్యకర్తల కోసం అదనంగా కొన్ని వసతి గృహాలు నిర్మించబడినవి. ప్రతి సంవత్సరం అమరతిథికి వచ్చే యాత్రికుల సంఖ్య పెరగడంతో వారికి కావలసిన వసతి సౌకర్యాలు కల్పించబడుతున్నాయి.

ఉత్తమమైన బోధనా పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా, 900 మంది విద్యార్థుల ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలోను విద్యా సౌకర్యాలను మెరుగు పర్చడం జరుగుచున్నది. బాబా ఆదేశానుసారం నిర్మించబడుతున్న స్మారక స్థూపం పనులు ముందుకు సాగుతున్నాయి.

బాబా ఇచ్చిన ఆదేశాలను పూర్తి చేయడానికి ఇంకా చాలా చేయవలసి ఉంది. ఆయన ప్రేమికుల సహకారంతో ట్రస్టు ఆ పనులన్నింటిని రాబోయే రోజుల్లో చేయగలదని నా ధృడ విశ్వాసం.

ఈ అమరతిథి వేదికపై నుండి నేను నా ప్రసంగాన్ని ముగించే ముందు ఇటీవలే పూర్ణాయుర్దాయం జీవించి తన 93వ ఏట మరణించిన ఎల్.బి.థాడే గారి గురించి చెప్పదలచుకున్నాను. ప్రియతమ మెహెర్‌బాబాకు సన్నిహిత ప్రేమికుడు, చిన్ననాటి నుండే బాబా పనికి అంకితమైన కార్యకర్త థాడేగారు.

ఈ వేదిక పైనుండే ఎన్నో సంవత్సరాలుగా ఆయన అమరతిథి కార్యక్రమాలను 3 రోజులు నిర్విరామంగా నిర్వహిస్తూ వచ్చారు.

అలాగే ట్రస్టు కోసం ఎన్నో సంవత్సరాలు ఎనలేని సేవలు చేసి ప్రేమికుల సౌకర్యార్థం అమరతిథి మూడు రోజులు విచారణ కేంద్రంలో కూర్చొని అవిశ్రాంతంగా సేవలు చేసారు సోదరులు వై.యస్. రావు గారు, ఆయన సేవలు చిరస్మరణీయమైనవే.

ప్రియమైన వారిద్దరికీ శాశ్వతమైన శాంతిని ప్రసాదించమని నేను బాబాను ప్రార్థిస్తున్నాను.

ఈ రోజు మనమందరం అవతారుని దివ్య సమాధి నుండి మౌనం పాటించే ఆ పవిత్ర ఘడియలకు చేరువవుతున్నాం కావున అవతార్ మెహెర్‌బాబాకీ జై అనే జయజయ ధ్వానాలతో మన మనస్సులను, హృదయాలను దైవీ మానవుడైన ఆయన వైపునకే కేంద్రీకరించెదముగాక.

అవతార్ మెహెర్‌బాబాకీ జై ..

# ఆంధ్రా రెస్టు హౌసు



అమరతిథిలో ఆంధ్రా రెస్టుహౌసు తన వంతు విశేష సేవలు అందించింది. వృద్ధులు, మహిళలకు ప్రత్యేక వసతి సౌకర్యం కల్పించింది. ఎటొచ్చీ ఇంతకాలం రెస్టు హౌసు నిర్వహణ చూసుకున్న శ్రీ వై.యస్. రావు ఆ ప్రాంతంలో కనపడకపోవడం చాలా మందికి బాధాకరమైంది. ఐనప్పటికీ, ఆయన లేని లోటు ఏ మాత్రం కనపడని రీతిలో నిర్వాహకులు చక్కని ఏర్పాట్లు చేశారు. అందరికీ అత్యవసరమైన నీటి సౌకర్యం ఏర్పాటులో ఎలాంటి ఇబ్బంది కల్గకుండా చూశారు. ఈ కరువు ప్రాంతంలో నీటిని యథేచ్ఛగా వాడుకునేలా ఏర్పాటుచేశారు. పంపు తిప్పితే నీళ్ళు వచ్చాయి. సుమారు 15 ట్యాంకర్ల నీటిని కొనుగోలు చేసారు. భోజన, వసతి ఏర్పాట్లులో కూడా ఎలాంటి ఇబ్బంది కల్గకుండా, ఠంచనుగా భోజన ఫలహారాలు అందరికీ అందుబాటులో వుంచారు. రావు గారు లేని లోటుతో భారమైన హృదయాలతో వున్నా, ఆయన భార్య శ్రీమతి శ్యామల, ఇద్దరు కుమారులు నిబ్బరంగా వుండి సమర్ధవంతంగా విచ్చేసిన ప్రేమికులందరికీ ప్రేమగా, సాదరంగా తగిన సేవలందించారు. వీరికి సహాయకులుగా బాబా ప్రేమికులు శ్రీ వి.ఆర్.కె. శాస్త్రి, హైదరాబాద్, శ్రీ సింహాచలం, పెరికేడు, శ్రీ కృష్ణ, కొవ్వూరు, తదితరులు ముందుగా మెహెరాబాద్ వెళ్ళి విచ్చేసే బాబా భక్తులందరి కోసం తగిన ఏర్పాట్లు చేశారు

## జలనిధి

గత కొంత కాలంగా, అంటే 2013 అక్టోబరు మాసంలో శ్రీ వై.యస్. రావు బాబాలో ఐక్యమయినప్పటి నుండీ రెస్టు హౌస్‌కు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతిరోజు స్థానికంగా ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి సరఫరా చేస్తునట్లు, తద్వారా అధిక ఆర్థిక భారాన్ని భరించవల్సివచ్చిందని అన్నారు. ఈ ఆర్థిక లోటును పూరించవల్సిన ఆవశ్యకత ఎంతో వుందని చెబుతూ శ్రీ వై.యస్. రావు గారు ఏర్పాటు చేసిన **'జలనిధి'కి** తగిన విరాళాలు అందజేసి సహకరించవల్సిందిగా యాజమాన్యం కోరుతున్నారు. రెస్టు హౌసులో మీరు చెల్లించే లేదా అందజేసే విరాళాలకు స్థానిక మేనేజర్, ఆంధ్రా రెస్టు హౌస్ నుండి 'రశీదు' తప్పక పొందవల్సిందని అన్నారు.

# నూతన కార్యవర్గం ఎంపిక

**ఆంధ్రా రెస్టుహౌసు నూతన కార్యవర్గ ఎంపిక మెహెరాబాద్‌లో 2014 ఫిబ్రవరి ఒకటో తేది 4 గంటలకు జరిగింది.**

1. శ్రీ కె.హెచ్.కె. ప్రసాదరావు, అధ్యక్షులు
2. శ్రీ కృష్ణ ప్రసాద్ ఉపాధ్యక్షులు
3. శ్రీ వై. శ్రీనివాస్, కార్యదర్శి
4. శ్రీ బి. రామకృష్ణయ్య, జాయింట్ సెక్రటరీ
5. శ్రీ బాబాజీ, మెహెరాబాద్, ట్రెజరర్
6. శ్రీ మల్లాది కృష్ణానంద్, ప్రధాన సలహాదారుడు

**కార్యనిర్వాహక సభ్యులు**

7. శ్రీ పి.యస్.ఆర్. బోసు, 8. శ్రీమతి వై. శ్యామల,
9. శ్రీ వి.ఆర్.కె. శాస్త్రి 10. శ్రీ పాంచాల్
11. శ్రీ హనిమిరెడ్డి 12. కె.ఎన్.ఎం. గాంధీ
13. శ్రీ యం. సాంబశివరావు.

ఈ నూతన కార్యవర్గ ఎంపిక కాలపరిమితి 3 సంవత్సరాలు.

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).

2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.

3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలని నిర్ణయించినప్పటికీ నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. 4. వార్షిక సభ్యత్వం రూ.100/- పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది. 5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

## మా అడ్రస్:

**ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్,**
**బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32,**
**జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500087.**
**ఫోన్:99595-53218,**
**email: malladisukku@gmail.com**

# డొనేషన్లు

| | | |
|---|---|---|
| 1) శ్రీమతి & శ్రీ వై.ఎస్. రావు, మెహెరాబాద్ | - | రూ. 1100/- |
| 2) శ్రీ సి.హెచ్. నాగేశ్వరరావు, చల్లపల్లి | - | రూ. 1000/- |
| 3) శ్రీ ఆదిశేషు, శ్రీమతి సరస్వతి , ధర్మవరం | - | రూ. 700/- |
| 4) శ్రీ యం. బాలక్రిష్ణ, సికింద్రాబాద్... | - | రూ. 100/- |
| 5) శ్రీ రెడ్డెయ్య, జంగారెడ్డిగూడెం పశ్చిమ గోదావరి జిల్లా | - | రూ. 10,000/- |

**శ్రీ రెడ్డెయ్య, రిటైర్డ్ కండక్టర్, ఆర్ టి సి, జంగారెడ్డిగూడెం గారికి త్వరలో మెహెర్‌బాబా సంచిక బౌండు కాపీలను పంపగలము....ఎడిటర్**

# మెహెర్ మండపేట

రాజమండ్రికి సమీపంలోని మెహెర్ మండపేటలో అవతార్ మెహెర్‌బాబా తన ఆంధ్ర పర్యటనలో భాగంగా ప్రజా దర్శనం ఇచ్చారు. మెహెర్‌బాబా మండపేట సందర్శించి 60 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా 03.03.2014 సోమవారం ఉ. 8 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ప్రత్యేక ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు శ్రీ సి.ఎ. చౌదరి, శ్రీ పనసన్న (9030605678) ఒక ప్రకటనలో తెలిపారు.

# బురుగురు

శ్రీమతి మాధవి, శ్రీ బురుగురు శంకర్ గారి పుత్రుడు చి॥ సంతోష్ వివాహము చి॥ల॥సౌ॥ సింధూజ తో ది: 17.02.2014 సోమవారం ఉదయం గం. 11.15 ని.లకు సాయి గార్డెన్స్, ఫంక్షన్ హాల్ నెం. 2, హబ్సిగూడ, ఎన్.ఎఫ్.సి. మెయిన్‌రోడ్, మల్లాపూర్, హైదరాబాద్ నందు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

# విజయనగరం కేంద్రము

అవతార్ మెహెర్‌బాబా విజయనగరం కేంద్రము, అవతార్ మెహెర్‌బాబా వారి 120వ జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 1 నుండి 25 దాకా ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు శ్రీ కొల్లి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్ధిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశనము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు, నీవు
పరబ్రహ్మవు,పరమాత్మవు
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.

# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.

# జీవిత సభ్యతం

**2014 జనవరి – ఫిబ్రవరి నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | ఫిబ్రవరి | వి. శ్రీనివాసరావు, విశాఖపట్నం | రూ. 500.00 |
| 2. | ఫిబ్రవరి | జి. శ్రీనివాస్, కరీంనగర్ | రూ. 500.00 |
| 3. | ఫిబ్రవరి | ఎ. సత్యన్నారాయణ, ఏలూరు, ప.గో | రూ. 500.00 |
| 4. | ఫిబ్రవరి | పి. సుబ్బరామయ్య, కండ్రెగుల,తు.గో | రూ. 500.00 |
| 5. | ఫిబ్రవరి | ఆర్. అన్నపూర్ణమ్మ, నెల్లూరు | రూ. 500.00 |
| 6. | ఫిబ్రవరి | సి.వై. అనీల్ కుమార్, హైదరాబాద్ | రూ. 1000.00 |
| 7. | ఫిబ్రవరి | డి.వి.ఎ.కుమార్,రాగోలు,శ్రీకాకుళం | రూ. 500.00 |
| 8. | ఫిబ్రవరి | కె.వి. రామారావు, కొవ్వూరు, ప.గో | రూ. 500.00 |
| 9. | ఫిబ్రవరి | ఎన్.ఎస్.నాగభూషణం, అనంతపూర్ | రూ. 500.00 |
| 10. | ఫిబ్రవరి | దాసరి శ్రీనివాస్, కరీంనగర్ | రూ. 500.00 |
| 11. | ఫిబ్రవరి | నరసింహా రెడ్డి, మహబూబ్‌నగర్ | రూ. 1040.00 |
| 12. | ఫిబ్రవరి | చింతా సాయిబాబ, నెల్లూరు | రూ. 1000.00 |
| 13. | ఫిబ్రవరి | ఎ.ఎస్. మంజునాధ్, అగలి,అనంతపూర్ | రూ. 1000.00 |
| 14. | ఫిబ్రవరి | ఆర్.వి. రవికుమార్, చీపురుపల్లి | రూ. 1000.00 |
| 15. | ఫిబ్రవరి | యం. అంజయ్య, కామారెడ్డి | రూ. 1000.00 |
| | | **మొత్తం** | **రూ. 10,540.00** |

# మెహెరాబాద్ అభివృద్ధికై

మెహెరాబాద్ అభివృద్ధికై బాబా ట్రస్టుకు విరాళాలు అందజేయవల్సిందిగా ట్రస్టు చైర్మన్ ఒక ప్రకటనలో కోరారు. డొనేషన్లు ఆన్‌లైన్ బ్యాంకు అక్కౌంటు –Bank of Maharashtra, M.G. Road Br. Ahmednagar (M.S) SB Account No. 20098450037, IFSC code MAHB0000024 ద్వారా ఆన్‌లైన్‌లో పంపవల్సిందిగా కోరుతున్నారు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2012-2014, **Dt.19-12-2011**